

న్యాయవాది శంకరయ్య మృతి పేదలకు తీరని లోటు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మాజీ మంత్రి హయగ్రీవచారి కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో సిపిఐ(ఎం) చేసిన న్యాయపోరాటంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ న్యాయవాది శంకరయ్య మృతిచెందడం పేదలకు తీరని లోటని సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం బాలసముద్రం అడ్వకేట్స్ కాలనీలో శంకరయ్య మృతదేహానికి సిపిఐ (ఎం) నాయకులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రి హయగ్రీవాచారి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే నాటి సిపిఐ (ఎం) వరంగల్ నగర కార్యదర్శులు బిఆర్ భగవాన్‌దాస్, జి. రాములు నాయకత్వంలో సుప్రీంకోర్టులోనే 18 ఏళ్లపాటు న్యాయపోరాటం చేయడంతో అది ప్రభుత్వ భూమి అని 'సుప్రీం' తీర్పునిచ్చిందన్నారు. ఈ న్యాయపోరాటంలో న్యాయవాది శంకరయ్య విజయం సాధించడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. ఆ భూమిలోనే ప్రస్తుతం కాళోజీ కళాక్షేత్రం నిర్మితమైందని గుర్తు చేశారు. పేదల పక్షపాతి న్యాయవాది శంకరయ్య ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రభాకర్‌రెడ్డి వెంట జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, భానునాయక్ తదితరులున్నారు.



విద్యుత్ బస్సుల పథకంలో సవరణలు చేయాలి

ఆర్టీసీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకంలో సవరణలు చేయాలని ఈనెల 24, 25 తేదీలలో ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ రీజియన్‌లో రెండ్రోజులపాటు ఆర్టీసి కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆర్టీసి నేరుగా విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి నడిపేలా విధానంలో మార్పులు తీసుకురావాలని కోరుతున్నారు. కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీ, ఇన్సెంటివ్‌లు ఆర్టీసికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాల మేరకు బస్సులను పెంచాలని కోరారు. హరితహారం, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు ఇవ్వాలని, ఎంవి యాక్టు 2019లో సవరణలు చేయాలని కార్మికులు నినాదాలు చేశారు.



చాలెంజ్ చేసి చెపుతున్న నిన్ను చంపుతా..

- వాంకుడొత్ తండా జిపి కార్యదర్శికి బెదిరింపు ఫోన్

- స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి అభిలాష్

నవతెలంగాణ-రాయపర్తి

ఛాలెంజ్ చేసి చెబుతున్నా.. ఎకరం భూమి అమైన నిన్ను చంపి తీరుతా అని ఒక కాంగ్రెస్ కార్యకర్త గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి బెదిరించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కీర్తి అభిలాష్ మండలంలోని వాంకుడోత్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాల నిర్వహణపై గ్రామ సభలు ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా వాంకుడొత్ గ్రామపంచాయతీలో గత గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ పిఆర్ ఏఈ శ్రీప్రియ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి ప్రస్తుతానికి ఉన్నతధికారుల నుండి వచ్చిన లబ్ధిదారుల జాబితాను కులంకషంగా ప్రజలకు కార్యదర్శి వివరించాడు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేరు రాలేదంటూ వాంకుడొత్ తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలి భర్త వాంకుడొత్ రవీందర్ గత శుక్రవారం ఉదయం కార్యదర్శి కు ఫోన్ చేశాడు. నువ్వు గ్రామపంచాయతీలో ఉన్నావా అక్కడే ఉండు బండి స్టార్ట్ చేస్తున్న వచ్చి నీ సంగతి చెబుతా అంటూ కార్యదర్శిని బెదిరించాడు. ఇల్లు రాకుంటే నన్ను కొడతావా అంటూ కార్యదర్శి మాట్లాడారు. కొట్టడం కాదు ఛాలెంజ్ చేసి చెప్తున్నా ఎకరం భూమిని అమైన నిన్ను చంపి తీరుతా అంటు న్నానా దుర్భాషలాడాడు. బిడ్డ నీ సంగతి చెప్పే వరకు వదిలిపెట్టేది లేదు అంటూ కార్యదర్శిని బెదిరించ సాగాడు.. ఈ విషయంపై కార్యదర్శి అభిలాష్, వివిధ గ్రామాల కార్యదర్శులు రవీందర్ పై శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గ్రామస్థాయి అధికారులమైన తమకు ఫోనుల ద్వారా లేదా డైరెక్ట్ గానే రాజకీయ నాయకులు బెదిరిస్తున్నారని కొందరు కార్యదర్శులు వారి బాధను వెలబుచ్చుకుంటున్నారు. ఏదేమైనా ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని వారు కోరారు.



అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రజా ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని మూ తండా, రావూరు గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా గ్రామసభల ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. రావూరు 325మందికి 2 కోట్ల 37 లక్షల రూపాయల రుణమాఫీ జరిందన్నారు. ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మూడు లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేపించామన్నారు. రావూరు క్రాస్ రోడ్ నుండి రోడ్డు నుంచి రోల్ కాల్ చెరువుతండా వరకు 4 కోట్ల తో బిటీ రోడ్డు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో వాసంతి గారు,ఎంపీడీవో శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకటస్వామి, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీలు నాతి రాజు,రాజు, సొసైటీ డైరెక్టర్ దొమ్మాటి లక్ష్మీనారాయణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ-నయీంనగర్



సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి హన్మకొండ జిల్లా నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాల మీద ప్రతిష్టాత్మకమైన చర్చలు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేలా పార్టీ మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

- హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుండి ఎంజీఎం వరకు చేపట్టిన బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని అన్నారు. వాహనం నడిపే క్రమంలో సీటు బెల్టు ధరించాలని ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువ వాహనాదారుల నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదారుడు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ ఎవరికి వారు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించేప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు.కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లలో దోచుకున్నది సరిపోలేదా?

- కష్టకాలంలో ఒక్కొక్క పథకాన్ని నెరవేరుస్తున్నాం

- ఏకకాలంలో 13 వేల కోట్ల రుణమాఫీ చేశాం

- పారదర్శత కోసం గ్రామసభలు

- ప్రతిపక్షాలు వక్రీకరించి అబద్ధాలు మానుకోవాలి

నవతెలంగాణ-సంగెం



పారదర్శకమైన ప్రజా పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొనిమాట్లాడుతూ గత పదేండ్లలో చేయని పనులను మేము ఒక్కొక్కటిగా చేసి చూపిస్తున్నామని, ఏకకాలంలో 13 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రజలే పాలకులు-ఇది ప్రజాపాలన ప్రజల ఆర్థిక అభివద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12వేల రూపాయలను రెండు విడుతలుగా అందిస్తామన్నారు. గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో 16వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసి, 7లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు.రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని,గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని మండలంలో అలా అర్హత లేని 349 ఎకరాల భూములను గుర్తించామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనుల కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అన్నారు. పదేండ్లలో ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ సభలో ప్రజల అభిప్రాయం ఎమ్మెల్యే అడగగా.. న్యాల ఉమేష్, మాట్లాడుతూ 10 గుంటలు 20 గుంటల భూమి ఉన్న రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా వర్తింపచేయాలని కోరారు. మాజీ సర్పంచ్ విలాసాగరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాబ్ కార్డ్ లింక్ లేకుండా పేదలందరికీ వర్తింపజేయాలన్నారు. ఇదే విషయమై బాల వెంకటరమణ, సుదర్శన్, శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇవ్వాలని కోరారు, మరో మాజీ సర్పంచ్ దేవర రవి మాట్లాడుతూ ఎస్టీ కులాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ కుమార్, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, ఏవో యాకయ్య, సిఐ రాజగోపాల్, ఎస్ఐ నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జనగాం రమేష్,కందగట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, యూత్ అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, సమన్వయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామసభల డ్రామా

లబ్ధిదారులను తేల్చనప్పుడు గ్రామసభలు ఎందుకు..?

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



నిర్బంధాలు, పోలీసుల పహారాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామసభలు స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామసభల డ్రామాలు తెరమీదకు తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారులకు జనవరి 26న గ్రామాలలో పథకాల పంపిణీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో లబ్ధిదారులను తేల్చినప్పుడు గ్రామ సభలు ఎందుకని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలీసుల పహారాలో నిర్వహించిన గ్రామ సభలతో ప్రజల పనులు వాయిదా వేసుకుని గ్రామ సభలకు వస్తే ఒక్క కుటుంబానికి కూడా ఒక్క పథకము మంజూరు కాలేదని అన్నారు. గ్రామ సభల పేరుతో ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా హంగామా చేస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో రైతు భరోసా, రైతు కూలీ సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ ఎంతమంది లబ్దిదారులను గుర్తించారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఎందుకు పెట్టారో అసలు ఏం జరిగిందో గ్రామాల్లో చర్చలు నిర్వహించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జన్ను జయరావు, సట్ల శ్రీనివాస్, భూష సదయ్య, చేరాలు, గద్దె సారయ్య, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు అనేది వజ్రాయుధం

జిల్లా జడ్జి నిర్మల గీతాంబ

నవతెలంగాణ-వరంగల్

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన సమావే శానికి జిల్లా జడ్జి బి.వి నిర్మల గీతాంబ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొని ప్రతిజ్ఞ, ఫ్లాష్ మబ్ అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల ప్రధాన కమిషన్ రాజీవ్ కుమార్ సందేశాన్ని పిపిటి ద్వారా ప్రజలకు వినిపించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌కి శాలువాలు పూలమాలలతో సన్మానించారు. జూనియర్ ఓటర్స్‌కి ఓటర్ కార్డును అందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ బీ.వీ.నిర్మల గీతాంబ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఫండమెంటల్ రైట్ అని, ప్రజాస్వామిక దేశంలో మనం స్వేచ్ఛ సమానత్వం మనం అను భవిస్తున్న తీరుని చూసినట్లయితే బయటి దేశాలతో పోలిస్తే మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తుందని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గత ఎన్నికల్లో జిల్లా యంత్రాంగం టీం వర్క్ చేసినందుకు శనివారం హైదరాబాదులో నిర్వహించనున్న స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకి అవార్డు ప్రకటించడం, దాని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. (అర్బన్ ఆపతి) నగర ఉదాసీనత వైఖరి నగరల్లో నే కనిపిస్తుందని దానిని విడనాడి ప్రతి ఒక్కరూ ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. అర్బన్ ఆపతి వలన నేను ఒక్కరినే ఓటు వేయకపోవడం వలన జరిగే నష్టం ఏముంది, అనే ఆలోచనలు ప్రతి ఒక్కరికీ కలిగినట్లయితే ఓటులో నాణ్యతలోపంతో పాటు నిజమైన నాయకుణ్ణి ఎన్నుకోలేకపోతామని, అలా కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకు న్నట్లయితే ఒక మంచి నాయకున్ని ఎన్నుకున్న వాళ్లమవుతామని, జిల్లా కలెక్టర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసు కోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం పెంచేందుకు జిల్లా యంత్రాంగం అంతయు టీం వర్క్ చేసి ఓటు శాతాన్ని 3.8 శాతం ఓటు పెంచుకో గలిగామని అన్నారు.అనంతరం సంతకాల సేకరణ జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, డీ ఆర్ వో విజయలక్ష్మి తాసిల్దార్ లో ఇక్బాల్,నాగేశ్వర్ రావు, డీఇఓ జ్ఞానేశ్వర్, డీ ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, డివైస్ ఓ సత్యవాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి,డీ ఆర్ డీ ఓ కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల పక్షాన పోరాటం నవతెలంగాణ లక్ష్యం

నవతెలంగాణ-సంగెం

ప్రజా పోరాటాల ద్వారా ప్రజల పక్షాన నిలిచి, అనుదినం జనస్వరంగా పోరాటం సాగిస్తున్న నవతెలంగాణ దినపత్రిక ప్రస్థానం అనిర్వచనీయం అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం గ్రామంలో జరిగిన గ్రామసభ అనంతరం నవతెలంగాణ దినపత్రిక 2025 క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడ్డ పత్రిక నవతెలంగాణ అని, అందుకు చాలా ఏళ్లుగా ప్రజల మన్ననలు పొందుతూ పత్రికారంగంలో సముచితస్థానంలో నిలబడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలేఖరి గాయపు రాజురెడ్డి, డిఆర్‌ఓ విజయలక్ష్మి, ఎమ్మార్వో రాజ్ కుమార్, ఎస్సై నరేష్, ఏవో యాకయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సీనియర్ నాయకులు కందగట్ల నరహరి, జనగాం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, విలాసాగరం వెంకటేశ్వర్లు, అచ్చ నాగరాజు, కిషోర్ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్, రమేష్ నాయక్, పాషా, సంధ్యారాణి, ఉమేష్, నరేష్, బొమ్మ రవీందర్, ఎన్నారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.



అర్హులందరికీ పథకాలు అందిస్తాం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ పథకాలలో అర్హులందరికీ అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిరెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో భాగంగా దీక్షకుంట్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా అర్హులైన ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించి హారులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామన్నారు. అధికారులు సూచించిన విధంగా దరఖాస్తు చేసుకునే ప్రజలు లబ్ది పొందాలని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏవో నాగరాజు పంచాయితీ సెక్రటరీ పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. శనివారం పట్టణంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శరత్‌చంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై కుట్టు మిషన్‌లను అందజేశారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి కుట్టు మిషన్‌లతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు యుగేంధర్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తోట వైద్యనాధ్, సెక్రటరీ ఆకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతె జైపాల్ రెడ్డి, దేవునూరి అంజయ్య, మోతె జైపాల్ రెడ్డి, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వరావు, పైస సురేష్, సురేందర్, శివన్న, సురేష్, సుమన్, నామాల సత్యనారాయణ, ప్రణయ్, శ్రీరామకిరణ్, తక్కలపెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో సామాజిక న్యాయవేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘం పెద్దలు గాలి జంగలి, తొర్రి లక్ష్మణ్‌యాదవ్, వక్కల రాజుయాదవ్, పెండ్లి రమేష్,కత్తుల సాంబయ్య, జంగిలి కేదారి, ఒగ్గుల మల్లేష్, కొమ్మాలు, మహేందర్, మారబోయిన రమేష్, శీలం యాదగిరి, కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన టీఆర్ఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ రైతురక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగెభాస్కర్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, నాయకులు కోదాటి మాధవరావు, నాంపెల్లి అశోక్, సుకినె సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని పూలేఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కేయూ జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం 18ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు సమానంగా సార్వత్రిక వయోజన ఓటు కల్పించిందని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉన్న వారు మాత్రమే రాజులు, రాణులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ వంగల సుధాకర్, డాక్టర్ కొట్టేభాస్కర్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, మోటె చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-ఐనవోలు

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో మండల కేంద్రంలోని కేజీబీవీలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్‌వైకే ప్రతినిధి దోమల నవీన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువకులకు వాలీబాల్, రన్నింగ్, షెటిల్ సింగిల్స్ పోటీలను 18 నుండి 29 ఏళ్లలోపు యువతులకు కబడ్డీ, షటిల్ సింగిల్స్, రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9502126380, 9502449469 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

'ఏకశిల'లో జ్ఞానోదయ వేడుకలు



నవతెలంగాణ-ఐనవోలు

ఏకశిల ఈ టెక్నో పాఠశాలలో జ్ఞానోదయ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరుకాగా పాఠశాల యాజమాన్యం పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతంపలకగా ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులచేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నేను గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ ప్రజల కోసం విద్య, వైద్యం, క్రీడలు, రైతులకోసం నిత్యం కృషి చేస్తున్నానన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. కష్టపడి చదివితేనే జీవితంలో లక్ష్యాలను సాధిస్తారని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలో చేరాల్సిందే

సీఆర్‌పీ గోవింద్ నరేష్



నవతెలంగాణ-దామెర

బడి పిల్లలు బడిలో చేరాల్సిందేనని దామెర మండల సిఆర్పీ గోవింద్ నరేష్ అన్నారు. ఆయన ముస్తాలపల్లి తక్కలపాడు దమ్మన్నపేట గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండి చదువుకోవాలన్నారు. వివిధ కారణాలతో మధ్యలో బడి మానేసిన వారు వేరే క ప్రాంతం నుండి ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారి పిల్లలు పడి బయట ఉంటున్నారని ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సిఆర్‌పిల ద్వారా బడి బయటి పిల్లలపై సర్వే చేయించడం జరుగుతున్నదని అన్నారు. శనివారం మూడుగ్రామాల్లో సర్వే నిర్వహించగా ఇద్దరు పిల్లలను గుర్తించడం జరిగిందని వారికి వారిపెద్దలకు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో 15 నుండి 19 సంవత్సరాల లో పిల్లలు ఎవరైనా మధ్యలో బడి మానేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివేందుకు అవకాశం ఉందని తెలిపారు. సర్వేలో ఇద్దరు విద్యార్థుల్లోని ఒకరిని ఊరుకొండ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తక్కలపాడు హెడ్మాస్టర్ నర్సింగరావు పాల్గొన్నారు.

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కో-ఆర్డినేటర్‌గా ప్రకాష్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా కాజీపేట పట్టణానికి చెందిన పర్యావరణ కార్యకర్త ప్రకాష్‌నుబీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకుడు, చైర్మన్ టి.చిరంజీవులు నియమించి నియామకపత్రం అందించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లుకు, బీసీల రాజకీయ ఎదుగుదలకు, బీసీల అభ్యున్నతికి కృషిచేస్తూ బీసీలను ఏకంచేసి చైతన్య పరుస్తానన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-దామెర

జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా దామెర మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దాని ద్వారా ప్రజాస్వామ్యంలోని పాలకులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. దేశంలోని ప్రతిపౌరులకు లింగ వివక్షత లేకుండా 18 సంవత్సరాలునిండిన వారికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ఉందాం అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ రెడ్డి, ఆర్ఐ సంపత్, పంచాయతీ కార్యదర్శి మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొప్పుల సబ్ సెంటర్‌ను సందర్శించిన పీఆర్‌సీ టీం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పుల గ్రామంలోని ఆరోగ్యసబ్‌సెంటర్‌ను శనివారం తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైకి చెందిన పిఆర్సీ మానిటరింగ్ టీం సభ్యులు డాక్టర్ రాజమార్, డాక్టర్ శరవన్ కుమార్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సబ్ సెంటర్లోని రికార్డులను, మందులను పరిశీలించారు. అనంతరం సబ్ సెంటర్ సిబ్బంది అందిస్తున్న ఆరోగ్య సేవల గూర్చి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా టీబి అధికారి డాక్టర్ హిమబిందు, కొప్పుల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శశికుమార్, హెచ్ఈఓ వెంకటేశ్వర వర్మ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

మంత్రి పర్యటన సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల ప్రారంభోత్సవం కోసం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణాల, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం వస్తున్నారు. సభస్థలాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు పలుసూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్‌చైర్మన్ తంగెల్లపెల్లి తిరుపతి,తహసీల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, సీఐ చేరాలు, అగ్రికల్చర్ ఆఫీసర్‌అనురాధ, ఇజిఎస్ఏపీవో విజయలక్ష్మిమండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, జోర్క పూల, తాళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళలోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టి అమలుకు సిద్ధం అవుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేషన్‌కార్డుల ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు.పదేళ్ల అధికారంలో ఉన్న మీరుఎందుకు రెండుపడకల ఇళ్లను అందించలేకపోయారని ప్రశ్నించారు. మీరున్న పదేళ్లలో ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు, ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారని నిలదీశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్తారని అంటున్న బీఆర్ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 3 వ స్థానం కల్పించారు.రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతారనేది జగమెరిగిన సత్యం అని పేర్కొన్నారు.సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి హోదాలో వరంగల్ నగరానికి వచ్చిన ప్రతి ఏటా వరంగల్ నగరని ఇస్తనన్న 300 కోట్ల నిధులు ఏమయ్యాయి.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ప్రగల్భలుపలికిన కెసిఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు. ఉనికినిచాటే ప్రక్రియ చేస్తున్న బిఆర్ఎస్ నేతలు రానున్న రోజుల్లో మీరు భూస్థాపితం కావడం తథ్యం అన్నారు. ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ పారదర్శకంగా సర్వేలు జరుగుతున్నాయి.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకం అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని మాజీలందరు పోలీసుల మీద నమ్మకం లేదు అనడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీ రానివాళ్లకు మళ్లీ పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని చూస్తున్నాం.రేషన్ కార్డ్,ఆరోగ్యశ్రీ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి మళ్లీ చెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వీసం సురేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్ రెడ్డి, రహీమున్నీసా బేగం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశ్యం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంతపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయంటే ఓటర్లే అందుకు కారణమన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్‌శాతం అధికంగా నమోదవుతుందని, కానీ పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కుకలిగిన ఓటర్లు వినియోగించుకొనే విధంగా సమాజంలో చైతన్యం రావాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఓటర్లుగా తాము తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు, సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు.

ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధశాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవీ.గణేష్, అసిస్టెంట్ ఆర్ఓలు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్‌సుందర్, నాగవెల్లి రజినీకాంత్ ఎండీ నేహాల్, ప్రవీణ్ కుమార్, ఎస్డీ. ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 400 రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేర్లతో అసత్య ప్రచారాలు చేసి పాలన లోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ పూర్తిగా అందించి,రైతు భరోసా కింద 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో పది రోజులపాటు బైక్ ర్యాలీని నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతును రాజు చేస్తానని మాయమాటలతో రైతుల హత్యహత్యలకు ప్రోత్సహించే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు గోస తప్పకుండా తగులుతుందని ఈ సందర్భంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి టిఆర్ఎస్ బీఫార్మ్ తో గెలిచి, బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి పార్టీ మారడం సిగ్గుచేటు ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ బీఫాం తో బరిలోకి దిగి గెలిచి చూపెట్టాలని తీవ్ర విమర్శ చేశారు.టిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించాలని చూస్తే ఊరుకునేది లేదని ఆరోపించారు.

ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆకుల కుమార్, మాజీ ఎంపీపీ మరపాక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు ప్రభుదాస్,కర్ర స్వామి రెడ్డి, మాజీ జెడ్పికోఆప్షన్ సభ్యురాలు జుబేదారి లాల్ మహమ్మద్, బిఆర్ఎస్ కార్యకర్తలు,మాచర్ల సుదర్శన్,బొడ్డు ప్రతాప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్థ పార్కింగ్‌తో ప్రయాణీకుల ఇబ్బందులు

చిరు దుకాణదారులకు, షాపులకు పార్కింగ్‌గా మారిన రోడ్డు

నవతెలంగాణ-నయీంనగర్





హనుమకొండ అంబేద్కర్ నుండి వడ్డేపల్లి చర్చి వరకు దాదాపు మూడు కిలో మీటర్ల మేర చాలా కాలనీలు ఉన్నాయి . రోడ్డుకు ఇరువైపులా కూరగాయ దుకాణాలు, పండ్ల దుకాణాలతో సగం రోడ్డును ఆక్రమించుకున్నారు. ఇదే కాకుండా రోడ్డుకు ఇరువైపులా షెటర్స్ లో షాపులు పెట్టుకున్న యజమానులు వారి షటర్ల ముందు పర్మినెంట్గా రేకుల షెడ్లు, బోర్డులు, షాపులకు సంబంధించిన సామాన్లతో రోడ్డును సగం వరకు ఆక్రమించారు. సిమెంట్ అండ్ ఐరన్ షాప్స్ , శానిటరీ షాప్స్ ,చికెన్ సెంటర్లు వారికి సంబంధించిన షాప్ మెటీరియల్స్ ను అడ్వర్టైజ్మెంట్ పర్పస్‌గా రోడ్డు మీదనే పెడుతున్నారు. షాపుల ముందు పార్కింగ్ లేక షాపుకు వచ్చే వినియోగదారులు వాహనాలను పూర్తిగ రోడ్డుమీద పార్కు చేస్తున్నారు. బార్‌షాపుల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. ఈ రోడ్ లో ఉన్న మూడు బార్‌షాపులు, రెండు వైన్స్ ముందు రోడ్డు మీదనే పాన్‌షాపులు, మిర్చి బండ్లు సాయంత్రమైందంటే వినియోదారుల వాహనాలు రోడ్డమీద పార్కు చేస్తున్నారు. దీంతోవాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంట ర్స్ వారు కిరాయి తీసుకున్న షెటర్స్ లో కాకుండా షెటర్స్ ముందు పొద్దంతా టిఫి న్లతో సాయంత్రం బజ్జీలు, ఫాస్ట్ ఫుడ్ బండ్లతోతో పూర్తిగా రోడ్డు మీద గడుపుతు న్నారు. ఈ రోడ్‌కు ఉన్న ఫంక్షన్‌హాల్స్ అయితే మరీ అధ్వానం ఫంక్షన్ అయిందం టే చెప్పనవసరమే లేదు. ఈ రోడ్డును వెడల్పు చేయడం తర్వాత విషయం కనీసం ఈ రోడ్డు గురించి మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బందిగాని పట్టించుకున్న పాపాన పోవడంతో లేదు. ఇప్పటికైనా రోడ్డుమీదికి చొచ్చుక వచ్చిన నిర్మాణాలను, బోర్డులను , తొలగిం చి రోడ్డును వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

మలబార్ గోల్డ్, డైమండ్‌లో బ్రైడల్ జ్యువెలరీ షో



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్, డైమండ్స్, తమ 'బ్రైడల్ జ్యువెలరీ షో'ని మలబార్ గోల్డ్, డైమండ్స్ శనివారం హనుమకొండ నక్కలగుట్ట షోరూంలో ప్రారంభించారు. స్టోర్ డైరెక్టర్ అజీష్‌అహ్మద్ మాట్లాడుతూ ఈ 'బ్రైడల్ జ్యువెలరీ షో' 25 నుండి ఫిబ్రవరి 2 వరకు కొనసాగుతుందన్నారు. మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రా భరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్, డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ రాజు హరికృష్ణ, పిట్ట వంశి, స్టోర్ సిబ్బంది, కస్టమర్లు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

తెలంగాణ హైకోర్టు జడ్జీగా బొబ్బిలి మధుసూదన్‌రావు



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా కాజీపేట పట్టణం బాపూజీనగర్ కు చెందిన బొబ్బిలి మధుసూదన్ రావు నియమితులయ్యారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మధుసూదనరావు వరంగల్ జిల్లా కోర్టులో న్యాయమూర్తిగా ప్రస్థానం ప్రారంభించి అంచెలంచలుగాఎదుగుతూ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. కాజీపేట పట్టణానికి చెందిన మధుసూదన్‌రావు హైకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడినందుకు కాజీపేట్ పట్టణప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి మోసం చేశారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎద్దేవా చేశారు. హనుమకొండలో శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్‌లతో కలిసి మాట్లాడుతూ గతంలో మన జిల్లాలో పనిచేసిన ఉన్నత అధికారిణి పమేలా సత్పతి ఒక మహిళా అధికారిణి అని చూడకుండా దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు. గాలిలో గెలిచిన మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీలు నెరవేర్చమని అడిగితే కట్టేసి కొడుతామని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. త్వరలో జరగబోయే స్థానికఎన్నికల్లో ఎవర్ని ఎవరు కోడతారో చూద్దామన్నారు. ఈ సమావేశంలో నాగూర్ల వెంకటేశ్వర్లు, పులి రజినీకాంత్, కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలి : సీఐ



నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్క ద్విచక్ర వాహనాదారుడు హెల్మెంట్ ధరించి వాహనాలను నడుపాలని శాయంపేట ఎస్సై సిఐ రంజిత్‌రావు తెలిపారు మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు అతివేగంగా వెళ్లకుండా హెల్మేంట్ ధరించి నెమ్మదిగా వెళ్లాలని సూచించారు తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ చేయకుండా ప్రతి ఒక్కరు హెల్మేంట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఫోర్‌వీలర్స్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడుపాలని అన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతకు గురించి తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రజని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికే వేడుకలు

ఎస్సార్ వర్సిటీలో అట్టహాసంగా స్పార్కిల్ -25 వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికే వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎస్సార్ విద్యా సంస్థల అధినేత, ఛాన్సలర్ ఎ.వరదారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ శివారు ఎస్సార్ యూనివర్సిటీలో స్పార్కిల్-2025 వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా మొదటిరోజు విద్యార్థుల సాంస్కృతిక వస్త్రధారణలతో అలరించారు. సదస్సులో నృత్యం, పాటల పోటీలు, తంబోలా, మెహందీ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈవెంట్ దోహదపడుతుందని అన్నారు. వీసీ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు తమ అభిరుచులను సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో ప్రదర్శించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వి. మహేష్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనరెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఏవీవీ. సుధాకర్, స్టూడెంట్ కౌన్సిల్ కాన్వెనోర్స్ శశిధర్ రెడ్డి, భావన పనిశ్రీతోపాటు యూనివర్సిటీ విద్యార్థులే కాకుండా పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

స్పెక్ట్రా హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన వేడుకలు



నవతెలంగాణ-ఆత్మకూరు

నారాయణ ఇన్స్టిట్యూషన్ అయినా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులు గా వ్యవహరించి ఒకరోజు ఉపాధ్యాయుల విద్యార్థులకు తరగతులను బోధించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ లక్ష్మణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే ముందు ఉంటారని ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అప్పుడే మీకు విద్య నేర్పిన గురువులు గర్విస్తారని తెలిపారు. సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు.

పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేందర్ రెడ్డి, మాట్లాడు తూ అన్ని వృతిరేకంగా ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని మీరు ఉన్నత స్థానా ల్లో ఉంటే ముందుగా ధరించేది గురువు లేనని చెప్పి తెలిపారు . కార్యక్ర మంలో పాఠశాల ఇంచార్జ్ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

పీహెచ్‌సిని సందర్శించిన ఆస్ట్రేలియన్ కేథలిక్ యూనివర్సిటీ స్టాఫ్‌నర్స్



నవతెలంగాణ-కమలాపూర్

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోడి ఎంఎస్ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా క్యాథలిక్ యూనివర్సిటీ నర్సింగ్ స్టూడెంట్స్ కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని వైద్య సర్వీసులను, డాక్టర్లు సూపర్ వైజర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్స్ అందుబాటులో ఉండే సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్, డాక్టర్‌రోహిత్, డాక్టర్ మాధవి, లోడీ సొసైటీ వీరబాబు, రామకృష్ణ, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ పేపర్ తాత ఇకలేరు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మోతుకూరి నర్సయ్య (55) నవతెలంగాణ పేపర్ తాత శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత 15సంవత్సరాలుగా నవ తెలంగాణ పేపర్‌ను పాఠకులకు పంచుతూ మంచి పేరు సంపాదించుకున్నాడు. గాంధీనగర్ గ్రామం నుండి ఉదయం తెల్లవారుజామున గణపురంకు వచ్చి బస్సు నుండి పేపర్ తీసుకొని పాఠకులకు పంచేవాడు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన మృతి పట్ల నవ తెలంగాణ పాఠకులు ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు షూస్ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో చిన్నతూండ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు షూస్, సాక్షులు శనివారం మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు అందజేశారు. చిన్నారులు ఆటపాటలతో పాటు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పులిగంటి రామన్న, మాజీ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, కోట శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమిష్టి కృషితో అభివృద్ధి

మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకట్ రాణి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధించామని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకట్రాణి తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అధ్యక్షతన చివరి సర్వ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఇటీవల కాలంలో ఉద్యోగంలో చేరిన వార్డు ఆఫీసర్లు అధికారులకు పరిచయం చేసుకున్నారు. అనంతరం కౌన్సిలర్లు గడిచిన కాలంలో జరిగిన అభివద్ధి పనులు సమస్యలు పరిష్కరించడంలో కౌన్సిల్ సమావేశాలలో కౌన్సిలర్లకు మధ్య జరిగిన వాదనలో పొరపాటున నొచ్చుకుంటే క్షమించాలని కౌన్సిల్ సాక్షిగా తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్ రాణి మాట్లాడుతూ.. సమిష్టి కషితోనే మున్సిపాలిటీలలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి పనులు పూర్తి చేశామని అన్నారు. ముఖ్యంగా అధికారం చేపట్టిన తొలినాళ్లలో కరోనా సమయంలో శానిటేషన్ సిబ్బంది ప్రాణాలకు తెగించి భూపాలపల్లి లోని 30 వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ముఖ్యంగా కష్ణ కాలనీ సుభాష్ కాలనీ ప్రజలకు ఇండ్ల పట్టాలు అందజేశామనీ తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజల కొరకు మున్సిపాలిటీలలో పబ్లిక్ పార్కులు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం చేపట్టి పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ఎలాంటి పక్షపాతం లేకుండా వార్డు కౌన్సిలర్ అందరికీ అభివృద్ధి పనులకు నిధులు అందాయని వారు అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యంగా పత్రిక మీడియా సోదరులు ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమస్యలను వెలికి తీశారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో సహకరించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ మానస, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్,మేనేజర్, అకౌంటెంట్ ఆఫీసర్, 30 మంది వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లు శిల్ప సంపదను

ప్రపంచానికి చాటి చెప్పేందుకే స్కెచ్చింగ్ టూర్

టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య

చిత్రాల సేకరణ అనంతరం హైదరాబాద్‌లో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు

పాల్గొన్న రెండు రాష్ట్రాలకు చెందిన 60 మంది చిత్రకారులు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల నిర్మించిన అద్భుత శిల్ప సంపద ఉన్న కోటగుళ్ల చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకే జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్కెచ్చింగ్ టూర్ ఏర్పాటు చేసినట్లు టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కాకతీయుల అపురూప శిల్పకళ వైభవశాల గణపేశ్వరాలయ సముదాయం(కోటగుళ్ల)లో సేవా టూరిజం, టార్చ్ సంస్థలు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించింది.మొదట ఆలయాల ప్రాంగణంలో సంస్థల సభ్యులు, పర్యాటకులు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన పర్యాటకులకు జాతీయ పర్యాటక దినోత్సవం ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో నిష్ణాతులైన చిత్రకారులను ఆహ్వానించినట్లు తెలిపారు. వారి పెన్సిల్ తో వేసే చిత్రాలను సేకరించి త్వరలో హైదరాబాదులో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన నిపుణులైన 60మంది చిత్రకారులతో వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ క్రమంలో గణపేశ్వరాలయం సముదాయం శిల్పాల చిత్రాలను చిత్రకారులు పెన్సిల్లతో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గీసిన ఈ ఆలయాల చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కల్పించి వాటికి గొప్ప ఖ్యాతిని తేనున్నట్లు తెలిపారు. కాగా కాకతీయుల కోటగుళ్ల శిల్ప సంపద రామప్ప వలె అద్భుతంగా ఉందని, ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించిన వారికి మరువలేని మధురానుభూతి ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్,, పురావస్తు శాఖ ఏడి మల్లు నాయక్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థలకు చెందిన శ్రీనివాస్, శేష బ్రహ్మం, కోటగుళ్ల గైడ్ యుగంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్రీపాద స్మారక ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

హాజరైన ట్రస్టు చైర్మెన్ దుద్దిల్ల శ్రీనుబాబు

నవతెలంగాణ మహదేవపూర్

పలిమెల మండలంలోని పలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీపాదరావు ట్రస్టు చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ అనారోగ్య సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.



ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్లు, చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాబు, రాష్ట్ర యూత్ విభాగం అధికార ప్రతినిధి విలాస్‌రావు, పలిమెల పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, యూత్ అధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, మహదేవ్‌పూర్ పార్టీ అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్, యూత్ అధ్యక్షులు నగేష్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రామ్మోహన్‌రావు, మండల యూత్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఎంపీటీసీలు దుర్గయ్య, ఆకుతోట సుధాకర్ కాంగ్రెస్ నాయకులు వామన్‌రావు, ప్రతాపరెడ్డి, కోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3కే రన్నింగ్ పోటీలు సాధన స్కూల్ నుండి ములుగు బస్టాండ్ యూటర్న్ నుండి సాధన స్కూల్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు.సహజ సిద్ధమైన కూరగాయలను తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతోమంతి విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరోగ్యకరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. నేటి రోజులలో రోడ్డుపై లభించే తినుబండారాలను విచ్చలవిడిగా తినడం వల్ల చిన్నపిల్లలకు సైతం గుండె



జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలలో సహజసిద్ధమైన కూరగాయలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లా గిరిజన ప్రాంతంతో కూడి ఉందని, రోడ్డు భద్రత నియమావళిని పూర్తిగా అవగాహన చేసుకున్న అనంతరమే వాహనాలు నడపాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ తాను కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న సమయంలో రోడ్డు నియమావళిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని, జీవితం పోతే తిరిగి రాదని, రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాన్ని తీసుకోవద్దని వికలాంగులుగా మారవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై అటవీ అధికారుల దౌర్జన్యం ఆపాలి

రెవెన్యూ భూముల్లో బోర్లకు అనుమతి ఇవ్వాలి

తెలంగాణ రైతు సంఘం

రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతులపై అటవీ అధికారుల దౌర్జన్యం ఆపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. పంట పొలాలు ఎండిపోతుండటంతో బోర్లు వేసుకునే క్రమంలో అటవీ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తుండటం సరికాదని శనివారం గాంధీనగర్, మొద్దులగూడెం, కర్లపెల్లి, లక్ష్మీపురం గ్రామాల రైతులతో కలిసి పసర అటవీ క్షేత్ర కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 60ఏండ్లుగా నుంచి రైతులు రెవెన్యూ భూములలో కాస్తు కబ్జాలో ఉన్నారని, సర్వేనెంబర్ 175 లో 2,200 ఎకరాలు రెవెన్యూ భూమి సర్వే నెంబర్ 95లో 30 ఎకరాలు సర్వే నెంబర్ 41 లో 183 ఎకరాలు రెవెన్యూ భూమి ఉందన్నారు. ఈ భూములలో ఏడో విడత భూ పంపిణీలో గతంలో ప్రభుత్వం అసైన్మెంట్ పట్టాలు ఇచ్చారని,అంతేకాకుండా సర్వేనెంబర్ 175లో



కేసీఆర్ ధరణి పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. పట్టా భూములలో కూడా బోర్లు వేయకుండా అటవీ అధికారులు అడ్డుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బోర్లకు పర్మిషన్ ఇవ్వాలని, లేనియెడల భవిష్యత్తులో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన సారయ్య ,పుప్పాల రాజన్న, గజ్జి ఎలేందర్, మాజీ ఎంపిటిసి లకావత్ రామచందర్, అంబాల మురళి, అన్నమయ్య, సల్లూరి రామకృష్ణ, బుర్రి వీరయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి 13మంది ప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. ముందుగా జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనం వద్ద జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు భూపాలపల్లి జిల్లా నుంచి 11మందికి ప్రతినిధులుగా 2పరిశీలకులుగా అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ మహాసభలు చాలా ప్రతిష్టాత్మకంగా జరగబోతున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక, వ్యవసాయ, అటవీ చట్టాలను నీరుగారుస్తుందన్నారు.యువతను ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసి మహిళలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. మత ఉన్మాదాన్ని తేవడం దేశాన్ని విచ్చిన్నం చేసే పరిస్థితి బీజేపీ తీసుకొస్తుందన్నారు. పేదలకు ఇల్లు ఇచ్చి 15లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు దాని ఊసే లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిత్యం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాచరిక పాలనను దేశంలో సమైక్యతను దెబ్బతీసే విధంగా కొనసాగిస్తుందన్నారు. భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే కోసం సీపీఐ(ఎం) దేశవ్యాప్త కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పార్టీ కీలకపాత్ర



పోషిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించబోతుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటి విధానాలు, ప్రజల ప్రయోజనాలు భూపాలపల్లి జిల్లా ఉన్న ప్రధానమైన సమస్యలు ప్రజల ప్రయోజనాల పైన కూడా చర్చ జరగబోతుందన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల మీద ప్రతిష్టాత్మకమైన చర్చలు చేసి భవిష్యత్తు కార్యచరణ రూపొందించేలా పార్టీ మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. మహాసభలకు వెళ్లిన వారిలో బంద్ సాయిలుతో పాటు చెన్నూరి రమేష్, పొలం రాజేందర్, గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, సంఘం ప్రీతి, బంధు పద్మ, పొలం చిన్న రాజేందర్, ఆకుదారి రమేష్ ,గడప శేఖర్, బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజులు ఉన్నారు.

సరస్వతి పుష్కరాలకు పనులన్నీ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఏప్రిల్ 30న జరగనున్న సరస్వతి పుష్కారాల పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కారాలు, ఫిబ్రవరిలో నిర్వహించనున్న కుంభాభిషేకం కార్యక్రమాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతి రాజ్, వైద్య, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని పనులను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా పుష్కారాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని, ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కేటాయించిన పనులకు సోమవారం టెండర్ ప్రక్రియ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్ 4, మిషన్ భగీరథ 15, దేవాదాయ 28, విద్యుత్ 11, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ 7 మొత్తం 65 పనులకు పరిపాలన పరమైన అనుమతులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.



ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీల వరకు జరుగనున్న కుంభాభిషేకం మహోత్సవాల నిర్వహణకు ఫిబ్రవరి 2వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మారుతి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫామ్స్ అందజేత

నవతెలంగాణ చిట్యాల

చిట్యాల-4 అంగన్వాడీ కేంద్రంలో జిల్లా శిశు సంక్షేమాధికారి డిడబ్ల్యుఓ చిన్నయ్య ఆదేశానుసారం తాసిల్దార్ హేమ సమక్షంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద మండలంలోని 25 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘుపతి, హైస్కూల్ హెచ్ఎం రఘుపతి , ప్రైమరీ స్కూల్ తిరుపతి రెడ్డి , స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం కేంద్రం గుండా అక్రమంగా తలిస్తున్న 10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకున్నామని. ఎస్సై కె పవన్‌కుమార్ తెలిపారు. సిరివెంచకు చెందిన జనగం సడవలి, ఎస్డి వకీల్ అనే వ్యక్తులు బొలెరో వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తరలిస్తుండగా సమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.



పంటలు ఎండిపోతే అటవీ అధికారులదే బాధ్యత

బాధిత రైతుల ఆరోపణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న తమ భూములలో వేసిన యాసంగి పంటలు ఎండిపోతే అటవీ అధికారులే బాధ్యత వహించాలని మొద్దులగూడెం, గాంధీనగర్, కర్లపల్లి రైతులు పలువురు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అతృతం శివారులో బోర్ వేసుకోకుండా అటవీ అధికారులు అడ్డగించడంతో రైతులు ఎండిన పొలంలోనే నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిన్నటి వరకు కొంతమంది రైతుల భూములలో బోర్లు వేయించుకొనిచ్చారని,శనివారం బోర్లు వేసుకుంటున్న రైతులను అటవీ అధికారులు అడ్డగించడంలో ఆంతర్యం ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా బోర్లు అడ్డుకోని సుజాత అనే అడవి అధికారి శనివారం సిబ్బందితో అడ్డుకోవడంలో పలు అనుమానాలకు తావిస్తోందని రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. తమ సమస్యకు పరిష్కారం దొరకకపోతే రైతులకు చావే శరణ్యమని, ఇప్పటికైనా మంత్రులు చెప్పిన ప్రకారంగా రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని వ్యవసాయ పనులకు అడ్డంకులు సృష్టించవద్దని కోరారు.



శాంతియుతంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

పస్రా ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రైతులు శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అందుకు తనవంతు సహకారం ఉంటుందని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. శనివారం మండలంలోని పసర అటవీ క్షేత్ర కార్యాలయం ముందు గాంధీనగర్, మొద్దులగూడెం, లక్ష్మీపురం గ్రామాల రైతులు అటవీ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారంటూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ఎస్సై కమలాకర్ రైతులతో మాట్లాడుతూ ఉత్పన్నమైన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లండి. పరిష్కారానికి మార్గం లభిస్తుంది. తప్పనిసరి అయితేనే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, అంతకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. రైతులకు న్యాయం జరిగేందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. వినతిపత్రాలు చర్చలు తదితర అంశాల ద్వారా సమస్య పరిష్కారానికి మార్గం లభిస్తుందని రైతులకు వివరించారు.



ప్రజల రక్షణే పోలీసుల లక్ష్యం

సహాయక చర్యలో ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రజలకు అనునిత్యం రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యమని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిడిఏ గెస్ట్‌హౌస్ మూల మలుపుల వద్ద శనివారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఒక భారీ వాహనం రోడ్డుపైన కూరుకుపోయింది.దీంతో జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి రవాణా స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ హుటాహుటిన అక్కడికి చేరుకుని జెసిబిసాయంతో దిగబడిన వాహనాన్ని లాగించారు. జాతీయ రహదారి ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా రహదారిని మూల మలుపుల వద్ద పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని ఎస్ఐ తెలిపారు. ఎస్సై స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పలుమార్లు రోడ్డు మరమ్మతులు చేయడంపై ప్రయాణికులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేడారంలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలి

మంత్రి సీతక్కను కోరిన డీఎంహెచ్ఓ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు

మినీ మేడారం జాతర సందర్భంగా మేడారంలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలని ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు మంత్రి సీతక్కను కోరారు.శనివారం డీఎంహెచ్ఓ మంత్రి సీతక్కను కలిసి తాడ్వాయి మండ లంలోని మేడారం గ్రామంలో, నిరంతరంగా భక్తులు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను, దర్శనం చేసుకుంటున్నందున మేడారంలో 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పర్మినెంట్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. ములుగు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. మల్లంపల్లి మండల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యరూపంలోకి తీసుకురావాలని, ఈ మినీ మేడారం జాతరలో, జాతరకు ముందు జాతర, జాతర అనంతరము వారం రోజుల వరకు శిబిరాలు నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని, దానికి సరిపడా మందులకు మౌలిక సదుపాయాల వసతులకు నిధులు సమకూర్చాలని కోరారు.దీనికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్టు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నిరోధక, టీబీ నియంత్రణ, హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ చంద్రకాంత్, డిఐఓ కిరణ్ పాల్గొన్నారు.

నాలుగు పథకాల ప్రారంభానికి పైలెట్ ప్రాజెక్టుగా తీగారం ఎంపిక

- పథకాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించేందుకు మండలంలోని తీగారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభిస్తారని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు కోసం తీగారం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎంపిక చేశాడని తెలిపారు. తీగారంలో 728 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా 9.33 గుంటలను తొలగించామని తెలిపారు. 718.67 ఎకరాలకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో నలుగురిని ఎంపిక చేశామని అన్నారు, నూతనంగా 9 మందికి రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 99 మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హులని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను ప్రారంభించడంతో తీగారంలో జరిగే ప్రారంభ కార్యక్రమానికి ప్రజలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లకు 7248 మంది లబ్దిదారులు అర్హులు

245 ఎకరాలకు రైతు భరోసా కట్

ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా కు 812 మంది అర్హులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల పరిశీలన అనంతరం ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించిన గ్రామ సభల్లో మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు 7248 మంది అర్హుల జాబితాలో లబ్దిదారులు ఉన్నారు. గ్రామ సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అంశాలపై నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు లబ్దిదారుల జాబితాను ప్రజల ముందు ప్రవేశపెట్టారు. మండలంలో గతంలో 51వేల 18.29 ఎకరాలకు ప్రభుత్వం రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసేదని, ప్రజా పాలన దరఖాస్తులను, రైతు భరోసా లో రైతుల సాగుకు యోగ్యమైన భూముల వివరాలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సేకరించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సాగుకు యోగ్యంలేని 245.37 భూమిని గుర్తించడంతో రైతు భరోసా జాబితా నుండి తొలగించారు.50772.32 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం సంవత్సరానికి అందించే 12 ఆర్థిక సహాయంలో 812 మందిని అర్హులుగా గుర్తించారు. గ్రామసభల్లో మరో 412 మంది ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా 947 మంది లబ్దిదారులకు రేషన్ కార్డు అందిస్తుంది. మరో 1511 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి రేషన్ కార్డులో 1381 మందిని చేర్చేందుకు అధికారికంగా జాబితా వచ్చింది. మరో 434 మందిని ఉమ్మడి రేషన్ కార్డులో చేర్చాలని దరఖాస్తులు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ సభల్లో 1412 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలో నిర్వహించిన గ్రామసభలతో పాటు నాలుగు అంశాల అమలుకు లబ్దిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు నిరంతర ప్రక్రియ అని తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో ఏ రాములు శనివారం తెలిపారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



సంగారెడ్డి పట్టణంలో శనివారం జరుగుచున్న సీపీఎం 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరగుతున్న బహిరంగకు హాజరగుటకు పాలకుర్తి మండల నుండి సీపీఎం పార్టీ బందం పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో 10 మంది తో బయలు దేరింది. మహాసభల సందర్భంగా బయలు దేరిన బృందంలో ఇరవేన్ను గ్రామానికి చెందిన జక్కుల ముత్తయ్య పార్టీ లో చేరారు. మండల కార్యదర్శి సారయ్య మత్తయ్యకు పార్టీ జెండా వేసి ఆహ్వానించారు. బృందంలో సారయ్యతో పాటు మండల నాయకులు సోమ సత్యం, ఏదునూరి మధార్, బెల్లి సంపత్, మాసంపల్లి నాగయ్య, గూడూరు గ్రామశాఖ కార్యదర్శి నాయిని శ్రీనివాస్, పార్టీ సభ్యులు కొడగని మల్లేశం, పానికెర భాస్కర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:15 గంటలకు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్‌శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ఉదయం 9 గంటలకు ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర ది నోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జా తీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. 9:10 నుంచి 9:15లోపు పోలీస్‌శాఖ వారిచే అతిథి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 9:15 నుంచి 9:25లోపు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ కార్యక్రమం. 9:25 నుంచి 9:40 గంటలవరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగ పాఠం చదివి వినిపిస్తారు. ఈ సందర్భంగా 9:40 గంటల నుంచి 10:15 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో దేశభక్తిని స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. తదనంతరం ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుంది.

సంగారెడ్డికి తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



సీపీఐ(ఎం) పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలకు సంగారెడ్డికి బచ్చన్నపేట మండల సీపీఐ (ఎం) నాయకులు, పార్టీ కార్యకర్తలు బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను జయప్రదంతో పాటు రాబోయే రోజుల్లో పార్టీ తీసుకునే ప్రతీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన కళ్లెం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో అదే గ్రామానికి చెందిన నాయకులు పురుమాని రజాక్ ఆధ్వర్యంలో రూ. 2లక్షల 50వేల విలువైన ఎల్ఓసి శనివారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. నియోజక వర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా తనను సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, కడమంచి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ చౌరస్తాలో బస్సులను నిలుపకూడదు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో బస్సులను నిలుపకూడదని ఎస్సై దూలం పవన్ కుమార్ ఆర్టీసీ కంట్రోలర్, ఆర్టీసీ డ్రైవర్లకు సూచించారు. శనివారం బస్టాండ్ ను సందర్శించిన ఎస్సై వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ జనగామ, హనుమకొండ, వరంగల్, తొర్రూరు, తిరుమలగిరి ప్రాంతాల నుండి వచ్చే బస్సులు నేరుగా బస్టాండుకు వెళ్లాలని సూచించారు. బస్టాండ్ లోనే ప్రయాణికులను దింపి, అక్కడే బస్సుల్లో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆదేశించారు. రాజీవ్ చౌరస్తాలో ఆటోలను నిలుపకూడదని ఆటోయూనియన్ బాధ్యులను ఆదేశం చారు. బస్టాండ్ వద్ద తమకు కేటాయించిన ఆటో స్టాండ్ వద్ద ఆటోలను పార్కింగ్ చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి రాజీవ్ చౌరస్తాలో పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు

క్రీడా స్పూర్తితో యువత ఎదగాలి

చిల్పూరుగుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



క్రీడాస్పూర్తితో యువత , విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదిగాలని చిల్పూరు గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. శనివారం చిల్పూరు మండలంలోని పల్లగుట్టలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న క్రీడల్లో పాల్గొని మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలల్లో గెలుపొందిన వారిని అభినందించారు. పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం బహుమతులు అందజేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, దేవస్థాన కమిటీ సభ్యులు రత్నాకర్ రెడ్డి, కుంచాల వెంకటయ్య, ఇసురం క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డు తనిఖీ చేసిన డీఎల్‌పీవో

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆలింపూర్ గ్రామపంచాయతీ రికార్డులను డిఎల్‌పిఓ వెంకటరెడ్డి తనిఖీ చేశారు యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా గ్రామంలోని వార్డులను పర్యటించారు. సందర్భంగా తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, పారిశుద్ధ్య పనులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామంలో పరిసర ల పరిశుభ్రత బాగుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ మురళి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రతకార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

గ్రామాలకు వెళ్లడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. ఈ జూమ్ సమీక్షలో జెడ్పీ సీఈఓ మాధురీ షా, డిప్యూటీ సీఈఓ సరిత, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించేంతవరకు ఉద్యమం ఆగదు

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైపాస్ పై అండర్ ప్రాస్ బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో బాణాపురంలో చేపట్టిన దీక్షలు శనివారం రెండవ రోజు మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి ప్రారంభించారు. ఈ దీక్షలో బిట్ల లక్ష్మి, కళ్లెపు స్వప్న, గజ్వేల్లి మానస, నామోజు విజయ, బత్తుల అరుణ, సుమన్ లు కూర్చున్నారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అండర్పాస్ బ్రిడ్జినీ నిర్మించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మించకపోతే కాలనీ, గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారులు, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది అని తెలిపారు. అండర్ ప్లస్ బ్రిడ్జి నిర్మాణం సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్య కార్యచరణతో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల విజ్ఞప్తి గుర్తించుకొని, వారి బాధలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలని కోరారు. ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదన్నారు. ఈ రిలే నిరాహారదీక్షతో ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొట్ల శేఖర్, జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజయేందర్, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బూడిది ప్రశాంత్, వసంత, నీలిమ, మమత, అనిత, ఉపేంద్ర, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది నిర్వహించిన పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికలకు జిల్లాలో మొత్తం 865 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాలో 7 లక్షల 62 వేల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, ఇందులో యువ ఓటర్లు పదిహేను వేల మంది ఉన్నారని, వయోవృద్ధుల ఓటర్లు నాలుగు శాతం వరకు ఉన్నారని, స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.

ఈ ఏడాది థీమ్ వచ్చేసి నథింగ్ లైక్ ఓటింగ్.. ఐఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు మించి ఏదీ లేదు.. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

అనంతరం అదనపు కలెక్టర్లు, డీసీపీలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతపై యువ, వయోవృద్ధుల ఓటర్లు ఉపన్యాస సందేశాన్ని ఇచ్చారు. అదే విధంగా జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కొత్తగా నమోదైన యువ ఓటర్లకు వచ్చిన ఓటరు కార్డులను అందించారు. అలాగే బూత్ స్థాయి సిబ్బందికి మొమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు ఓటరు దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. సుహాసిని, ఆర్డీవో గోపీరాం, డీఆర్డీఓ వసంత, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ విద్యాలయ విద్యార్థికి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో శ్రీ రామకష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గొడుగు అభినవ్ కిరణ్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రశంసాపత్రం అందుకుంది . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు , ప్రిన్సిపాల్ శ్రీ నిమ్మ రాంరెడ్డి, ఉపాధ్యాయులు గుగ్గిళ్ల కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, ఏలికట్టే నర్సింహులు, వడ్డేపల్లి మోనాలీసా, ఇజ్జగిరి మంజుల, అలుబోజు గీత, గొడుగు శారదా తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

విద్యుత్ శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు

నవతెలంగాణ-పాలకుర్తి



గూడూరు సబ్‌స్టేషన్ నుండి గూడూరు గ్రామానికి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ డీఈ వై.రాంబాబు తెలిపారు. శనివారం మండలంలోని గూడూరు సబ్‌స్టేషన్‌లో వ్యవసాయ అవసరాలకు, గూడూరు గ్రామానికి వేరువేరుగా విద్యుత్ సరఫరా అయ్యేందుకు ప్రత్యేక ఫీడర్‌కు ఏర్పాటు చేసి బ్రేకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గూడూరు సబ్‌స్టేషన్ ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన వ్యవసాయ పంపుసెట్లతో పాటు గ్రామాలకు సరఫరా అయ్యే విద్యుత్తు సరఫరా కాకుండా పూర్తిగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడేదని తెలిపారు. వ్యవసాయ పంపు చెట్లకు, గూడూరు గ్రామానికి ఒకే ఫీడర్ ఒకే బ్రేకప్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేదని తెలిపారు. గూడూరు గ్రామానికి, వ్యవసాయ పంపుసెట్లకు ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా, ఇలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టి రెండు ఫీడర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ పాలకుర్తి రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, ఎమ్మార్టీ ఫోర్ మెన్ ఆచారి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ బాలాజీ, కట్టర్ లక్ష్మణ్, సబ్ స్టేషన్ ఆపరేటర్ సిద్ధులు తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి సౌర విద్యుత్ ప్లాంట్లు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మోడల్ సౌర విద్యుత్ గ్రామాలను ఎంపిక చేసేందుకుశనివారం డీఎల్ఆర్సీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివద్ధి కోసం సౌర విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కషి చేస్తోందని, ఇందుకు గాను ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, జెడ్పీ సీఈఓ కన్వీనర్ గా, ఎల్డీఎం, విద్యుత్ ఎస్ఈ, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో 142 దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రాజెక్టులో భాగంగా 1.66 మెగా యూనిట్లు ఉత్పత్తి అవుతుందని, దానికి గాను లబ్ధిదారులకు ఏటా 6కోట్ల ఆదాయం వస్తుందని వెల్లడించారు. అలాగే మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రతిపాదనలు తయారు చేయలని సూచించారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 370 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించామని, దీనిలో 12 మెగా వాట్ ల సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జెడ్పీ సీఈఓ మాధురీ షా, ఎల్డీఎం శ్రీధర్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోస్తా యాప్‌తో మోసం చేసిన ఇద్దరు అరెస్టు

మోసపూరిత యాప్‌లను నమ్మవద్దు

జనగామ ఏసీపీ పాండరీ చేతన్ నితిన్

నవతెలంగాణ-జనగామ



కోస్తా యాప్ లో పెట్టుబడులు పెట్టించి మోసం చేసిన ఇద్దరినీ జనగామ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం జనగామ పోలీస్ స్టేషన్లో ఏసీపీ పాండరీ చేతన్ నితన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారిని ప్రవేశపెట్టారు. మోసానికి పాల్పడిన సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన తోకల శ్రీధర్ యాదవ్, ఆకునూరు గ్రామం, కాశగుడిసెలకు చెందిన ఎక్రముద్దీన్ లను జనగామ సిఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అనవసరమైన యాప్ లను వినియోగించి మోసగాళ్ల చేతిలో మోసపోవద్దన్నారు. జనగామ చుట్టూ పక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలను కోస్టాయాప్ పేరిట పెట్టుబడులు పెట్టించారన్నారు. పెట్టుబడులు పెట్టించి ఇక్కడ నుండి ఉదయించారని,బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆన్లైన్ షాపింగ్ చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇతరులకు ఓటీపులు ఫోన్లు ఇవ్వడం లాంటివి చేయకూడదని సూచించారు.ఈ సమావేశంలో జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

మానవహారంతో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని తహసిల్దార్ పి శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం పాలకుర్తిలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో మానవహారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు అమూల్యమైందని, దేశ భవిష్యత్తును మార్చే సత్తా ఓటు హక్కుకు ఉందని తెలిపారు. ఓటుహక్కుతో సమాజంలో మార్పును తీసుకురావాలని యువతకు సూచించారు. అనంతరం 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ముగ్గుల పోటీ, వక్తృత్వ పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్ కుమార్, పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ వనజ, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్‌లతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహాయం అభినందనీయం

జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహాయం అభినందనీయని డీఈవో రమేష్ అన్నారు. మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తీగల శ్రీనివాసరావు, హనుమకొండకు చెందిన కొక్కిరాల రవీందర్రావు లు సంయుక్తంగా గూడూరు పాఠశాలలో చదివే 163 మంది విద్యార్థిని, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రూ.70 వేల విలువచేసే క్రీడల యూనిఫామ్ లను మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్యతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యాకమ్మ, ఏసిజిఈ రవికుమార్, ఏపీ వో శ్రీధర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని వడ్డిచెర్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌కొల్లూరి నర్సింహులు (శివకుమార్) తండ్రి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.శనివారం వారి కుటుంబ సభ్యులను బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు కోతి రాములు, మాజీ ఉప సర్పంచ్ చిటకుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జోగు పరుశురాములు, కానుగంటి కష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం జనవరి 26, 2025
www.navatelangana.com



ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతర పోరుబాట

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన ప్రతినిధులు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటానికి సన్నద్ధం కావడానికి రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాసభలలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించేలా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని వివరించారు. మహాసభలకు బయలుదేరిన బృందంలో జిల్లా కార్యదర్శితో పాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, శ్రీనివాస్, కుంట ఉపేందర్ లతోపాటు 20 మంది ప్రతినిధులు వెళ్తున్నట్లుగా తెలిపారు.

రైల్వే అండర్ పాస్ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో రైల్వే మూడో లైన్ ఏర్పాటు సందర్భంగా మహ బాద్ లోని రైల్వే అండర్ బ్రిడ్జిని 25 రోజులపాటు మూసి వేసినందున అనంతారం రోడ్లో ఉన్న రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ ను వెంటనే మరమ్మతు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు మానుకోట పట్టణానికి నడి మధ్యలో ఉన్న అండర్ రైల్వే బ్రిడ్జిని మూసి వేయడం వల్ల మానుకోట ప్రజలకు వాహనదారులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది అని అన్నారు. కొత్త బజార్లో ఉన్న బ్యాంకులో గవర్నమెంట్ ఆసుపత్రి తాసిల్దార్ కార్యాలయానికి రావడానికి పాత బజారు ప్రజలు ఆ వైపు ఉన్న గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది పెడతారని అన్నారు. పాత బజార్ లో ఉన్న కమర్షియల్ వ్యాపార సంస్థలకు రావడానికి బస్టాండ్కు ప్రభుత్వ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయం రావడానికి కొత్త బజారు ప్రజలతోపాటు ఆ వైపు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ బ్రిడ్జి మూసి వేయడం వలన ప్రజలు రెండు కిలోమీటర్లు వెళ్లి రావాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ బ్రిడ్జి పూర్తిగా చెడిపోయిందని కొట్టుకుపోయిందని మరమ్మత్తు చేయాలని, అండర్ బ్రిడ్జిని మరమతు చేయడం వలన అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు ట్రాక్టర్లు కాలినడకన వెళ్లడానికి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు . స్థానిక రైల్వే మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారుల స్పందించి అండర్ రైల్వే పాస్ ను మరమత్తు చేయాలని కోరారు మరమదు చేయాలని డిమాండ్ చేశారు .



మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇవ్వాలి

సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సంగం (సీఐటీయూ) అనుబంధం బండారు పద్మ అధ్యక్షతన మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్నం భోజన కార్మికులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు చాలి చాలని వేతనాలతో పెట్టి చాకిరికి గురవుతున్నారని. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెలకు పదివేల వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని అన్నారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో కొంతం స్వప్న, నవనందుల సునీత, ఈసంపల్లి వినోద ,హుస్సేన్ బి ,మహేశ్వరి ,కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలు అన్ని కాంగ్రెస్ హత్యలే.

ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న....

నవతెలంగాణ-మహబూబాద్



రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న హత్యలేనని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న ఆరోపించారు. రుణమాఫీ రైతు భరోసా విషయంలో ప్రభుత్వం మోసం చేయడం వలనే దిక్కుతోచక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వంలో స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ అయిందని చెబుతున్న ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసిన దాఖలాలు లేదని అన్నారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మంత్రులు వారి కుటుంబాలు తప్పితే ఎవరు సంతోషంగా లేరని విమర్శించారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 20వేల 985 మంది ఎంపిక

నవతెలంగాణ మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించిన గ్రామసభలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ పథకం కింద ప్రభుత్వం నెలకు 1000 చొప్పున సంవత్సరానికి 12,000 ఇవ్వనుంది ఈ పథకాన్ని జనవరి 26 నుంచి ప్రారంభం చేయనున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వ్యవసాయ కూలీలకు చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు ఉన్న కూలీలను ఎంపిక చేశారు. ఈ పథకం ఉపాధి హామీ జాబు కార్డులు ఉన్నవారికి మాత్రమే అందచేయనున్నారు . జాబ్ కార్డు ద్వారా పనిచేసిన మహిళలు పురుషులు ఎవరైనా సరే ఆ కుటుంబం యూనిటీగా 12,000 అందజేయనున్నారు ఈ పథకం కింద బయ్యారం మండలంలోలో ఒక వెయ్యి 533 కుటుంబాలు చిన్నగూడూరులో 626 దంతాలపల్లిలో 811 డోర్నకల్ లో ఒక వెయ్యి 798 గంగారంలో 107 గార్ల లో ఒక వెయ్యి 455 పెద్ద గూడూరులో 2 వేల 445 ఏ సముద్రంలో ఒక వెయ్యి 993 కొత్తగూడలో ఒక వెయ్యి రెండు వందల అరవై కురవిలో 2 వేల 457 మహబూబాబాద్ లో ఒక వెయ్యి 381 మరిపెడలో 10 40 మంది నరసింహుల పేటలో ఒక వెయ్యి 360 మంది నెల్లికుదురులో ఒక వెయ్యి 421 పెద్ద వంగరలో 409 తొర్రూర్ లో 889 కుటుంబాలను ఎంపిక చేశారు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాస్వామ్యములో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

శనివారము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 15 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిపించికోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, వీరబ్రహ్మ చారి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేస్తాం, ప్రతిజ్ఞ చేయించిన ఆర్డీవో

ప్రజాస్వామ్య ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేస్తామని ఎలాంటి ప్రలోభాలకు లొంగమని, మున్సిపల్ అధికారులు సిబ్బంది చేత ఆర్డీవో కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. శనివారం జాతీయ హెూటల్ దినోత్సవ సందర్భంగ మానుకోట మునిసిపాలిటీలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , ఆర్డిఓ కష్ణవేణి , మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ , ఎమ్మార్వో భగవాన్ రెడ్డి మేనేజర్ శ్రీధర్ ఏఈ కుమార్ , డౌలాగర్ శంకర్ , కర్పూరపు గోపి , మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది : తొర్రుర్ ఆర్డీవో గణేష్

మరిపెడ : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, అర్హులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటం, సామర్థ్యం కలిగిన ప్రభుత్వాలని నెలకొల్పడం వంటివి ఓటు ద్వారానే సాధ్యపడతాయని తొర్రురు ఆర్డీవో జి. గణేష్ అన్నారు.



శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ తహసీల్దార్ డి. సైదులు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ, మానవహారం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొత్త ఓటరు కార్డుల అందజేత, సీనియర్ ఓటర్ను సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొర్రుర్ ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి, అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాజ్యంగం లో అత్యంత కీలకమైన పాత్ర ఓటుదే అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటరు నమోదు చేసుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితా దేవి, ఆర్ఐ శరత్, సీతారాంపురం పాఠశాల హెడ్ మాస్టర్, మహేష్ గౌడ పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తోరూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరు నందు జాతీయ సేవా పథకం మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ వాల్య లూనావత్, సుజాత, రాజనీతి శాస్త్రం విభాగం అధ్యాపకుడు రాజేందర్ రెడ్డి, అధ్యాపక బందం శాంతి కుమార్, పార్వతీ, రవీందర్ రెడ్డి



విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత శక్తివంతమైందని ఓటు హక్కు అని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు. యువజన అధికారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటింగ్ సిస్టం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం

బయ్యారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ రాజు ఓటు హక్కు గురించి, దాని యొక్క విలువల గురించి అనేక విషయాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేత ఓటర్ అవగాహన ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి.ఓ కే. సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

కమ్యూనిస్టులు క్రమశిక్షణ పరులు
బీఆర్ఎస్ బాటలో వెళితే పోరాటం తప్పదు
సీపీఐ శతాబ్ది ఉత్సవ సభలో వక్తలు

నవతెలంగాణ-మహబూబాబాద్



స్వాతంత్ర పోరాటం మొదలు నేడు పేదలకు గుడిసెలు వేయించేంతవరకు వరకు ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం మహబూబాబాద్లో సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ శతాబ్ది ఉత్సవ సభ నిర్వహించారు. తొలుత మానుకోటలోని మూడు కోట్ల జంక్షన్లో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ, సెప్టెంబర్ 17 స్ఫూర్తి చిహ్నాలు కాంగ్రెస్ ప్రభుత్వ విప్పు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడారు సిపిఐ శతాధి ఉత్సవ సభ కు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అధ్యక్షత వహించగా వక్తలు మాట్లాడారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన నీలం కుశ నియంతత విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కమ్యూనిస్టు ముందున్నారని అన్నారు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ యూత్ కోసం నిర్వహించిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు 4500 మంది అమరులయ్యారని అన్నారు. కమ్యూనిస్టు రాజ్యంలో 10 లక్షల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. స్వతంత్ర పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కమ్యూనిస్టు తీయలేక పాత్ర పోషించారన్నారు . కమ్యూనిస్టులు క్రమశిక్షణ పరులని అనుకున్నది సాధించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తారని అన్నారు. మానుకోటలో 1967 తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు నిర్మించిన మున్నేటి వాగు త్రాగునీటి పథకం నేటికీ ప్రజలకు త్రాగునీరు అందిస్తుందని అన్నారు మిషన్ భగీరథ ద్వారా మానుకోట పట్టణానికి సగం అందుకే నీళ్ల అందాయని అన్నారు అన్ని కాలనీలకు నీటి విస్తరణ కోసం వేం నరేందర్ రెడ్డి ద్వారా సీఎంకు విన్నవించగా 20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు కాంగ్రెస్ గెలుపులో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని కొనియాడారు కమ్యూనిస్టులు అండదండతో గెలిచిన కాంగ్రెస్ నాయకులు తమకు తోడ్పాటు అందించినట్లు చెప్పడం లేదని అన్నారు అవినీతి అక్రమాల్లో ఊరుకుపోయిన వారిపై సిబిఐ వీడి దాడులు జరిపించి మోడీ అమిత్ షాలు తమ పార్టీలో చేర్చుకుంటున్నాయని అన్నారు ఆర్థిక దొంగలు బిజెపిలో చేరగానే దొరలు అవుతారా అని ప్రశ్నించారు ఆదోని అంబానీలకు అమిత్ షా మోడీలు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు దేశంలో స్పే ట్రా కుంభకోణం బొగ్గు కుంభకోణం బయ్యారం ఉక్కు పరిశ్రమ పరిధిలోని 1,80,000 ఎకరాల కుంభకోణం వెలికితీసింది కమ్యూనిస్టులే అని అన్నారు. ఎర్రజెండాలని ఒకటైతే దేశంలో అధికారంలోకి రావడం చాలా సులువన్నారు. ఎర్రజెండాలన్నీ ఒకటి కావడం వల్లనే చైనా నేపాల్ శ్రీలంక దక్షిణ కొరియాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారని కొనియాడారు. పట్టణంలో పేదలు గుడిసెలకు త్వరలో పట్టాలు వస్తాయని హామీ ఇచ్చారు. తీగల సత్యనారాయణ స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సీపీఐ మాజీ ఎమ్మెల్యే జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, అజయ్ సారథి రెడ్డి నన్నూ సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నీరజారెడ్డి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపవద్దు

డీఎంహెచ్వో డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపవద్దని వీక్ష చూపడం అంటరానితనం చట్టరీత్య నేరం అని రుజువు అయితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని అని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ నెలసరి సమీక్షా సమావేశములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. మురళీధర్ మాట్లాడారు.

సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని అంతేకాకుండా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. హెచ్ఐవి లేదా సుఖవ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నవారు లేదా హెచ్ఐవి నెగటివ్ గా ఉన్నప్పటికీ హెచ్ఐవి లేదా లైంగిక సుఖ వ్యాధులు దారి తీసే ప్రమాదకర ప్రవర్తన పద్ధతులు పాటించేవారిని గుర్తించి చికిత్స అంధిచాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి ,డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, , సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ , హెల్త్ ఎడ్యుకేటర్ కె. వి.రాజు, శారద పాల్గొన్నారు.

బస్టాండ్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు

నవతెలంగాణ-మహబూబాబాద్



26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ పట్టణంలోని జనం రద్దీ ప్రదేశాలు అయిన బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రాంతాలలో బాంబు స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బందం తో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల వద్ద ఉన్న సంచులను చూశారు జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు .

బీటీ రోడ్డు పనులకు బ్రేక్..

కాంట్రాక్టర్ లోపమా ? అధికారుల నిర్లక్ష్యమా ?
రాజకీయ శాపమా ?
ముందుకు సాగాని పనులు... అడ్డుకునేదెవరు?


నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పలు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కంకర పోసిన నిర్మాణంలోని బీటీ రోడ్డు పనులకు బ్రేక్ పడింది. కంకర రోడ్డుపై రాకపోకలకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి మండల కేంద్రానికి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనుల పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్ తో సహా ఎవరూ కూడా చొరవ చూపడం లేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మండలానికి వచ్చే రోడ్లన్నీ కంకరమయమే..

మండలంలోని పోచంపల్లి, గంట్లకుంట, వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్, పోచారం నుండి మండల కేంద్రానికి వచ్చే రోడ్లన్నీ కంకరపరిచి మరీ అధ్వానంగా ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు అనునిత్యం పెద్దవంగర కు నిత్యావసరాలు, వ్యాపారం, వ్యవసాయ, బ్యాంకింగ్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో అటుగా ప్రయాణం సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము ధూళి రాకుండా కనీసం రోడ్డు పై నీళ్ల కూడా పోయాకపోవడం, కంకర రోడ్డుపై ప్రయాణం సాగించడం వల్ల వాహనచోదకులు తరచుగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పీడబ్లూడీ రోడ్ల నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సుదీర్ఘకాలంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గంట్లకుంట నుంచి వయా రామోజీ తండా, ఏనమీది తండా



పోచంపల్లి వరకు 4.43 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 1.47 కోట్లు., పెద్దవంగర నుంచి వయా అమర్ సింగ్ తండా, గంట్లకుంట, కాన్వాయిగూడెం, నారబోయినగూడెం వరకు 9.60 కిలోమీటర్ల నిర్మాణం కోసం రూ. 9 కోట్లు,, మండల కేంద్రం నుంచి వయా రామచంద్రు తండా మీదుగా పోచారం వరకు 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ.6 కోట్లు, పోచారం వయా వడ్డెకొత్తపల్లి వరకు 5.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 6.35 కోట్లు, వడ్డెకొత్తపల్లి వయా బొత్తల తండా మీదుగా 3.1 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ.3.76, చిట్యాల నుంచి వయా సూర్య తండా మీదుగా 5.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 3.30 కోట్లు

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం : బానోత్ సీతారాం నాయక్ మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు



కంకర పోసిన రహదారిపై ప్రయాణం సాగించడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. వ్యాపారం, వ్యక్తిగత అవసరాల రిత్యా ప్రతిరోజూ మండల కేంద్రానికి వచ్చి వెళ్తుంటాం. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయడానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం.

బీటీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి : శ్రీరాం సంజయ్ కుమార్ , బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి



నత్తనడకన సాగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల తో ప్రమాదాల బారిన పడుతున్నాం. కాంట్రాక్టర్ కనీసం దుమ్ము ధూళి రాకుండా రహదారి పై నీళ్ల కూడా పోయడం లేదు. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

కేసీఆర్ పాలనలో తండా పంచాయతీలకు నిధుల కొరత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ -మరిపెడ

గత బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ తండా పంచాయతీలు చేసి తండాలకు నిధులు రాకుండా అడ్డుకున్నారని దీంతో కొంతమంది సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు, ఆందోళన చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. తండాలో కనీసం వీధిలైట్లు పెట్టుకోలేని దుస్థితికి తండాలను తీసుకొచ్చినట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రేఖ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని మూన్యతండలో బానోత్ లకుపతి దాత సహకారంతో తండాకు 40 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను ఏర్పాటు చేయగా, ఈ విధిలైట్ల ప్రారంభోత్సవానికి రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు తండా యువకులతో కలిసి ఆయన బంగారు మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం అయినప్పటికీ ప్రజల కు సంక్షేమ పథకాలు అభివద్ధిని రెండు జోడెడ్ల పద్ధతిలో ప్రభుత్వాన్ని అభివద్ధి వైపు తీసుకపోతున్నట్లు తెలిపారు. 10 కెసిఆర్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇందిరమ్మ భరోసా పేరుతో నిరుపేద మహిళలకు



సంవత్సరానికి 12,000 అందించనున్నట్లు వివరించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని దీనిని అమలు చేయడానికి ఇప్పటికే గ్రామ సభలలో అభ్యర్థుల జాబితాను మీ ముందు ఉంచినట్లు గుర్తు చేశారు. ఇంకా ఎవరికైనా ఇండ్లు రాని వారు ఉంటే స్థానిక కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించుకొని గ్రామాలను అభివద్ధి వైపు మళ్ళించటానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. తండ యువకులు సామాజిక సేవ చేయాలనే సంకల్పం ఉండటం అభినందనీయం అన్నారు. సేవ చేయాలనే సంకల్పంతో లక్ష్మ పతి 30లైట్లకు రూ:40 వేల విలువ గల 50వాట్స్ గల డుమ్ లైట్ అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రవి నాయక్, తేజావత్ భరత్ కుమార్, మాజీ సర్పంచ్ బానోత్ మనోహర్, వాంకుడోత్ నరేష్, వాంకుడోత్ రమేష్ డీలర్ బాలు, జి శ్రీనివాస్, హనుమ, తండావాసులు తదితరులు ఉన్నారు.

ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం

ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. శనివారం మండలంలోని మాధవ రావుపల్లి కాలనీలో సీసీ కెమెరాలపై అవగాహన కల్పించగా గ్రామ స్తులందరూ కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటుకు లక్ష రూపాయలను సేకరించి సీసీ కెమెరాలు టెక్నీ షియన్‌కు అందించినట్లు తెలిపారు. గణపురం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-మంగపేట



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేయి గొంతులు, లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్‌మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మంగపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ల సురేష్‌మాదిగ మాట్లాడుతూ లక్షడప్పుల లాంగ్‌మార్చ్ ప్రపంచ చరిత్రలో మునుపెన్నాడు జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించబోతున్న మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో లంజపెల్లి రవిమాదిగ, ఎంఈఎఫ్ మండల నాయకులు సత్తనపెల్లి అలివేలుమాదిగ, లంజపెల్లి పుల్లయ్య మాదిగ, లంజపెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, లంజపెల్లి లక్ష్మిమాదిగ, లంజపెల్లి రాజు, లంజపెల్లి తరుణ్, గుండెటి సత్యం పాల్గొన్నారు.



పగడ్బందీ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి

నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలన్నారు.ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై శనివారం బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేసిన సిఎస్ జనవరి 26న నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం రోజు నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన అన్ని గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ది చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవంలో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీని తహసిల్దార్లు, బందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవోలు బందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారులు, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓలు, నరేగా బందాలు పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్దిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలనిసూచించారు. ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డి.ఆర్.డి.ఓ.నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, డిసిఎస్వో శ్రీనాథ్, డిపిఓ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



చికోటి ప్రవీణ్ కలిసిన ఆర్టీఐ కార్యకర్తలు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో చికోటి ప్రవీణ్‌ను ఆర్టీఐ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో ఆర్టీఐ కార్యకర్తలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆదేశించినా ఇప్పటి వరకు ఆర్టీఐ కమిషన్ నియమించకపోవడం గురించి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత పథకాలను పేద ప్రజలకు అందని ద్రాక్షలా మారాయని,వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు చింతల రాఘవేందర్‌ముదిరాజ్,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కార్తీక్‌రెడ్డి, బత్తుల మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి

భారత ఐక్య యువజన రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

సభలు,సమావేశాలతో ఆర్భాటాలు చేయడం కాదు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందజేయాలని భారత ఐక్య యువజన (యువైఏఐ) రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు,దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఆర్భాటం చేసి తొమ్మిదిన్నర ఎండ్లు మోసం చేయడం వల్ల ప్రజలు గద్దె దించారని గుర్తు చేశారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం తరువాత ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,పింఛన్ పెంపు ఇస్తానని చెప్పి అనేక సర్వేలు,సభలతో కాలయాపన చేయడం సరికాదన్నారు.

మిర్చి రైతుకు దుదిల్ల శ్రీనుబాబు అభినందన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబట్‌పల్లి గ్రామ రైతు సబ్బని బాపు మిర్చి పంటలో అత్యధిగా దిగుబడి తీసిన సందర్భంగా శనివారం రైతు మిర్చి పంట చేను వద్దకు వెళ్లి దుద్దిళ్ల శ్రీనుబాబు రైతును శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయన వెంట అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, యూత్ మండల అధ్యక్షులు మాజీ కటక అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ఉన్నారు.



ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకత్వ పోటీల్లో విజేతలకు, ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజాస్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధం లాంటిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమణారావు విద్యార్థులకు ఉద్బోధించారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రుక్సానా, అర్థశాస్త్ర అధ్యాపకులు రామచంద్రం, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల/ కళాశాలలో ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్, సమీరా, ఆయేషా, రాజు, శివ, వాణి, జ్యోత్స్న, శ్రీలత ప్రసన్న శ్రీకాంత్ కలీంపాషా, రామస్వామి ఆర్‌పి, భాస్కర్ పుట్టరాజు సాగర్, ఎండీ షబిరుద్దీన్ అశోక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురం : ఓటు హక్కు ప్రజల కు వజ్రాయుధం లాంటిదని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి. అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జడ్పీఎస్ఎస్ పాఠశాల నుండి ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారిపై మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్. ఇంచార్జ్ డిటి భాస్కర్. ఎంఆర్ఐ దేవేందర్. రహీముద్దీన్ పాషా. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్. దూలం కుమారస్వామి. తదితరులు పాల్గొన్నారు

రంగోలిలతో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగోలి కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. చెల్పూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీల నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఆర్ఐ రెహమత్, పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

టేకుమట్ల : మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని టేకుమట్ల మండల తహసీల్దారు విజయలక్ష్మి స్థానిక నాయకులు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిత టేకుమట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ పోలీస్ సిబ్బంది,ఉద్యోగులు విద్యార్థులు పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.

కేటీపీపి ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం



కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ అనుబంద తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై మాట్లాడారు. ఆర్టిసన్ కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే క్రమంలోనే తాను అసెంబ్లీలో వాయిదా తీర్మానం కోరినట్టు తెలిపారు. ఆర్టిజన్ పేరును తొలిగించి వారికి రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి అన్ని హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ఈ ప్రభుత్వం సరిచేయాలన్నారు. అనంతరం కేటీపీపి నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్ ప్రకటించారు.కేటీపీపి రీజినల్ అధ్యక్షులుగా కోల శ్యామ్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సిరిగినేని ధర్మారావు, ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, కోశాధికారిగా గడదేశీ మణికన్నా ఉపాధ్యక్షులుగా బానోతు నరసింహ, మేకల రాజ్ కుమార్,పొట్ల గోపి, కే. రమేష్, సహాయ కార్యదర్శులుగా అల్లం వేణు, పెరుక రాజేష్, సోల్లేటి సందీప్, చిట్టెపు అశోక్‌రెడ్డి, కొప్పుల రవి, ఎండీ సమీర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోట రాజు, బండారి నగేష్ ప్రచార కార్యదర్శులు గా బైకాని రమేష్, చెన్నూరు మధు (పెద్ద),ఆర్గనైజర్ లు గా పిప్పాళ శ్రీపాల్,కొలుగూరి చిరంజీవి,ఒరుగంటి రాజు, మందుర్తి రవి, గజ్జ రాజకుమార్, సోషల్ మీడియా ఇంచార్జీగా మడికంటి రమేష్ లు నియమతులు అయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు, బానోతు శంకర్, ఖిలావత్ కృష్ణ, నగవత్ రాజునాయక్, పెద్దపల్లి రవి, యాదన్న దేవేందర్, ఎంబటి రవి ఏఐటీయూసీ సింగరేణి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పాల్గొన్నారు.



ఆన్‌లైన్ గ్రీవెన్స్ ఏర్పాటుకు మంత్రి శ్రీకారం

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రస్థాయిలో ఆన్‌లైన్ గ్రీవెన్స్ ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. శనివారం మంత్రి సీతక్కకు ములుగు జిల్లా జేఏసీ పక్షాన కన్వీనర్ నాగేశ్వరరావు, మడుగూరి సూపరింటెండెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బర్మావత్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ములుగు క్యాంప్ ఆఫీసులో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో గల వివిధ సమస్యలతో పాటు చాలాకాలంగా పెండింగ్లో ఉన్న సూపండెంట్ల గెజిటెడ్ హెూదా గురించి మాట్లాడారు. వీలైనంత తొందరగా గెజిటెడ్ హోదా గురించి పరిష్కారం చేస్తానని, పంచాయతీరాజ్ వ్యవస్థలో చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న సర్వీస్ మేటర్ గాని, ప్రమోషన్‌గాని ఇతర సమస్యలు వెంటనే పరిష్కారం కొరకు ఉద్యోగులు ఇబ్బందులకు గురి కావద్దనే ఆలోచనతో ఆన్లైన్ గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విన్న ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తామని హమీ ఇవ్వడంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.అన్ లైన్ గ్రివెన్స్ విధానాన్ని పూర్తిగా కొనసాగించాలని ఉద్యోగ సంఘ నాయకులు కోరారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట



విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలను సాంబ శివరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో వికాసం పొందడంతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో ఓడిపోతే నిరాశ నిస్పృహ చెందవద్దని, ఓటమిని మెట్టుగా చేసుకుని గెలుపుకి బాటలు వేసుకోవాలన్నారు. పాఠశాలలో పలు సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని మంత్రి సీతక్క సహకారంతో పాఠశాల అభివద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాల ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మండలానికో గ్రామంలో నాలుగు పథకాలు ప్రారంభం

నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ములుగు



నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏపిఓచిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని సూచించారు.మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ది చేకూరేలా చూడాలన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవంలో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్‌తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలిపారు. ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డిసిఓ సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూల స్తంభం అని దానిని సద్వినియోగం చేసుకోవడంలోనే భారత ప్రజాస్వామ్యం విజయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. రాజ్యాంగ కల్పించిన అన్ని హక్కుల్లో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదే కాకుండా శక్తివంతమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి బాలయ్య, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్, టిఎస్కేసి (టీఎస్కెసి) కన్వీనర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ జె సోమన్న, అధ్యాపకులు డాక్టర్ కె సరిత, డాక్టర్ పి నాగమణి, డి రాధిక, డాక్టర్ ఎం అనిల్కుమార్, డాక్టర్ బి జగదీష్, డాక్టర్ పి విజిత, డాక్టర్ పి శంకర్, ఆర్ తేజోలత, హెచ్ రమేష్, టీ.శ్రీను, ఎండి మౌలానా, టీ అనిత, వి నవీన్,వి ఐలయ్య, కె లక్ష్మి, ఎస్కె షరీఫా, ఎస్ రమేష్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మేడారం ఆర్చ్ గేట్ వరకు విద్యార్థులు, అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్‌వోలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్కు ఎదురుగా మేడారం హార్ట్ గేట్ వద్ద మానవహారంగా నిల్చోని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోటే రేవతి అధ్యక్షతన విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్ అయిన ఓటర్లు కందికొండ సారమ్మ, మాలోతు మంగమ్మలను, బెస్ట్ బిఎల్ఓ రంగాపూర్ సీతారత్నం ను, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోమెంటు ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ జె సురేష్ బాబు, ఎంఈఓ రేగ కేశవరావు, ఎంపీ ఓ జాల శ్రీధర్ రావు, పీజీహెచ్ఎం రేవతిలు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీ ఓ శ్రీధర్ రావు, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ఆర్ఐలు సాంబయ్య, రాజు, పీజీహెచ్ఎం రేవతి,సీనియర్ అసిస్టెంట్ నాగన్న, కార్యదర్శులు రాజశేఖర్, రుక్మిణి జమున తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, ముజాఫర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మంగపేటలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓటుహక్కు ప్రాధాన్యతను నినాదాల ద్వారా వివరిస్తూ మంగపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు.సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బిఎల్ఓ) ప్రశంస పత్రాలు అందించారు. ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఏసుపాదం, శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది కర్రి నర్సింహ మూర్తి , కర్రి నాగార్జున, రాము, పాగ బాబు, పాషా, గౌసియా, కంప్యూటర్ ఆపరేటర్ విష్ణు, ధరణి ఆపరేటర్ ఈశ్వర్, బూత్ లెవెల్ అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ధర్మారెడ్డి విమర్శలు

నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేసిన అభివద్ధిని చూసి ఓర్వలేకనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిపై ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శవయాత్ర, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లాల్ రావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా పారదర్శకంగా చేస్తున్న తరుణంలో గ్రామసభల్లోకి బిఆర్ఎస్ కార్యకర్తలను పంపి గందరగోళం సష్టిస్తున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా బీఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ధర్మారెడ్డి చేసింది ఏమీ లేదని, తన సొంత ఆస్తులు పెంచుకోవడం పైన దష్టి పెట్టారన్నారు. రేవూరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమికోడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-శాయంపేట

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఎంజేపీ సోషల్వెల్ఫేర్ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి శాయంపేట ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ కల్వల సత్యనారాయణ విద్యార్థులతో ఓటర్‌డే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ప్రతి యువతి యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు ఎన్నికలలో రాజకీయ పార్టీలు చేసే ప్రలోబాలకు ఓటర్లు తలొగ్గ పెద్దని సూచించారు. ప్రజలకు మంచి చేసే నాయకులను ఎన్నుకునే అవకాశం హక్కుతోనే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిదేవ వించంద్ర డిప్యూటి తూసిల్దార్ ప్రచాపతి ఎంపిక రంజిత్ కుమార్ పేపిలి అగుత ఐసిడిఎస్ సూపర్వైజర్ సంగీత రెడ్డి పంచాయతీ కార్యదు రత్నాకర్ త్పాలు యదపాఠకాలల ప్రధా కోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన పరకాల ప్రెస్ మీట్ లో చల్లా ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల ను ఖండిస్తూ నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగయ్యరవి, రతన్, పోతుల కొమ్మాలు, రవికుమార్ తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

అర్హులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బిఎస్ఎస్. దళిత సంఘాల నాయకులు అధికలక దేవయ్య మారపల్లి క్రాంతికుమార్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు వారు విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యంపై నమ్మకంతో అధికారిని కాంగ్రెస్ పార్టీకి అప్పగించారని, ఇందిరమ్మ పేరుకు భంగం కలగకుండా ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శంగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిజమైన లబ్దిదారుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని, అసలైన అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, జిల్లా నాయకులు మారెపల్లి విజయ్, తుడుం రవీందర్ వరలక్ష్మీ, పాపయ్య అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా పోరాటం

నవతెలంగాణ-శాయంపేట

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిరువుదలకు అండగా నిలుస్తు ఎన్నో పోరాటాలు చేసిందని సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం అన్నారు. మండలంలోని మాందారిపేట గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెల వద్ద ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని దేశ వ్యాప్తంగా సిపిఐ పార్టీ పోరాటాలు చేసి లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిందని గుర్తు చేశారు సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండలోని హరిత హెూటల్లో నేడు ప్రారంభమైయ్యే ఉత్సవాలకు శాయంపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, అంకేశావళి ముంద్రాతి రమేష్ బోగి రమేష్ పుట్ట కళ బోగి రమ ఒల్లాల రమేష్ పాల్గొన్నారు.

రాజిరెడ్డికి చల్లా నివాళి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి శనివారం మతి చెందాడు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాజిరెడ్డి మతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పత్తిపాక మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పోతు రమణా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉత్తమ బీఎల్వోగా శ్వేత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ టీచర్ శ్వేత ఉత్తమ బీఎల్వోగా శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్వేత పలువురు ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు అభినందించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్

శనివారం మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు హన్మకొండ వాస్తవ్యులు నాగోతు బాలస్వామి, అల్బినమ్మ దంపతులు విద్యార్థులందరికీ రూపాయలు ముప్పైవేల రూపాయలు విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సెస్ విద్యార్థులకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బి నర్సింగరావు,జిల్లా అకాడమిక్ మన ట్రైన్ ఆఫీసర్ బొమ్మన పైన శ్రీనివాస్, జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి గౌసే బేగం చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా కమ్యూనిటీ నోబెలైజింగ్ ఆఫీసర్ ది నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను పంపిణీ చేయడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే వారికి విద్యాశాఖ తరపున నాగోతు బాలస్వామి ఎల్బినమ్మ దంపతులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే గ్రామీణ క్రీడలు

నవతెలంగాణ-పాలకుర్తి



క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే గ్రామీణ క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్ సోమలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పాలకుర్తిలో బ్లాక్ స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కబడ్డీ, షటిల్, పరుగు పందెం పోటీలను విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించామని తెలిపారు. క్రీడాకారులు అన్ని విభాగాల క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను నెహ్రూ యువ కేంద్రం ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడలు విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో దోహదాపడతాయని తెలిపారు. క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి మామిండ్ల సోమల్లు, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, అన్నావజుల నరసింహమూర్తి, బైకానీ వెంకటయ్య, తమ్మి మధు తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంకల్పయాత్ర విజయవంతం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సంకల్ప యాత్ర ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ అనే నినాదంతో హనుమకొండలోని టాటా ఏఐఏ వరంగల్ బ్రాంచ్ కార్యాలయం వద్ద అడిషనల్ డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ ఎన్.రవి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి కేయూ క్రాస్ రోడ్డు వరకు సుమారుగా 300 మంది అడ్వైజర్స్, లీడర్స్, బ్రాంచ్ మేనేజర్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ డిడిఓఏ వేముల వినోద్ సార్ధ్యంలో నిర్వహించగా ఈ ర్యాలీకి బ్రాంచ్ మేనేజర్ కోయాడ లక్ష్మయ్య, ట్రైనింగ్ మేనేజర్ గంధమాల ప్రవీణ్ కుమార్ , మేనేజర్స్ గరిపెల్లి శ్రీనివాస్, పెంచాల అశోక్, మామిడాల అనిల్, పార్ట్నర్ నిషాత్ నజీన్, సిబిఏలు, ఇంద్రాల సాంబశివరావు, తిరునహరి శోభారాణి హాజరయ్యారు. అనంతరం రతన్‌టాటా స్ఫూర్తితో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్నిరెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు ప్రారంభించి మాట్లాడుతూ టాటా ఏఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ దివంగత చైర్మన్ రతన్ టాటా స్ఫూర్తితో సమాజ శ్రేయస్సు కోసం టాటా గ్రూప్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-వేలేరు

జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఏఎంఓ శ్రీనివాస్ ఆదేశానుసారం, మండల విద్యాశాఖాధికారి మొగిలిచెర్ల చంద్రమౌలి, మండలంలో రెండు కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు జి.రాజన్న, శ్రీదేవి ల పర్యవేక్షణలో సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేశ్ బడి-ఈడు పిల్లలు బడి బయట ఉండకుండా బడిలోనే ఉండేలా ఈనెల 10 నుండి 25 వరకు వారిని గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు. అందులో భాగంగా వేలేరు మండలంలో చదువుతూ బడి రాకుండా ఉన్న విద్యార్థులను ఈ నెల 10 నుండి 25 వరకు గుర్తించి బడిలో చేరేవిధంగా తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. 5 నుంచి 14ఏళ్ల వయసులోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేరేవిధంగా విద్యార్థులకు తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. 15నుంచి19 ఏళ్ల మధ్య వయస్సు గల విద్యార్థులు విద్యను మానేసిన వారికి తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశం ఈనెల 29 వరకు అవకాశం ఉంది. బాలికలైతే కెజిబివిలో అడ్మిషన్ తీసుకోవచ్చు. బడిఈడు పిల్లలను తమ తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని సిఆర్పిలు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 14 మండలాల్లో 36 కాంప్లెక్స్లో 39 మంది సీఆర్పీలు పని చేస్తున్నారు వీరంతా ఈనెల 10 నుండి 25వ తేదీ వరకు డ్రాప్ అవుట్స్ లేకుండా సర్వే చేసి బడిలో చేరే విధంగా కషి చేశారు. ప్రత్యేక అవసరాలు గల బడిఈడు పిల్లలను బడిలో చేరేవిధంగా ఐఈఆర్‌పిలు సర్వే నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందించే సదుపాయాలను వివరించడంతోపాటు బడికి రాగలిగిన విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ అందజేయడంతో పాటు ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. హెూమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, సదరన్ సర్టిఫికెట్స్ తదితర సదుపాయాలు అందించడంలో తమ వంతు కషి చేస్తామని తెలుపుతున్నారు. కావున బడి ఈడు పిల్లలు తప్పకుండా బడిలో ఉండాలని ప్రతి ఒక్క బడి ఈడు పిల్లలు విద్య పొందే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరితోపాటు తల్లిదండ్రులు తమ పిల్లలు 6 నుంచి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలు అందరూ చదువుకునేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు, బడి-ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్



ఈ సంవత్సరం జరిగిన సర్వే లో 4 డ్రాప్ అవుట్స్ ను స్థానిక పాటశాలలో చేర్పించాను. 15 నుంచి 19 ఏళ్లలోపు ఆరుగురు పిల్లలను గుర్తించి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరే విధంగా కృషిచేసాను. ప్రతి సంవత్సరం డ్రాప్‌అవుట్స్ ఉండకుండా సర్వే నిర్వహించి బడిలో చేరే విధంగా కృషి చేస్తున్నాం అయినప్పటికిని బడిలో చేరిన తర్వాత కొద్దిరోజులు వచ్చి బడి మానేస్తున్న పిల్లలు కూడా ఈ సర్వేలో బయటపడ్డారని ఇది మంచిది కాదని తల్లిదండ్రులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరు బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలి. పదవతరగతి ముగిసిన తర్వాత చాలామంది బడి మానివేస్తు న్నారని ఇది సరైన విధానం కాదని పై చదువులు చదువుకునేలా విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు ప్రోత్సహించి ఓపెన్‌టెన్త్, ఇంటర్‌లో చేరే విధంగా కృషిచేయాలి. ఈనెల 29 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్లో చేరే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హత కలిగిన విద్యార్థులను చేర్పించాలని విజ్ఞప్తి. బడి మానివేసిన బాలికల కోసం కేజీబీవీ విద్యాలయాల్లో చేర్పించే అవకాశం ఉంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత సెంటర్లలో కానీ, స్థానిక పాఠశాలలో అడ్మిషన్ పొంది హెూం బేస్డ్ ఎడ్యుకేషన్ పొందవచ్చు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరం నిమిత్తం ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, కంటి ఆపరేషన్లు, ఫిజియోథెరపీ తదితర సదుపాయలు 6 నుంచి 19ఏళ్లలోపు పిల్లలు పొందే అవకాశం ఉంది. ప్రభుత్వం అందిస్తుంది సద్వినియోగం చేసుకోవాలి.

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూర్



శుక్రవారం పరకాలలో పట్టణ కేంద్రంలో ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో శనివారం చల్లా ధర్మా రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ పరిపాలన చేసి డబుల్ బెడ్ రూములు ఏ ఒక్కరికి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నామని నమ్మ పలికి మోసం చేశారని మండిపడ్డారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భూ కబ్జాలు చేసి, రాబందుల్ల ప్రభుత్వ ఖజానా కొల్ల గొట్టారని తీవ్రంగా విమర్శించారు . 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేని వారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుంటే ఓర్వలేక అబద్ధాలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఇప్పటికే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు లోపు విద్యుత్తు వాడిన వారికి ఉచితంగా సరఫరా చేస్తుంది బీఆర్ఎస్ నాయకుల కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇకనుండి అయినా పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ కానీ, కాంగ్రెస్ కార్యకర్తలు జోలికి వస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమాండ్ల రామకష్ణ, ఆత్మకూర్ సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మత్స్య శాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, సొసైటీ డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి, బూర రాజేందర్, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజా స్వామి, మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, మండల నాయకులు మండల కుమారస్వామి, వి.వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ కాడబోయిన రమేష్, కుమారస్వామి, అయోధ్య కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ



గత ఐదు రోజులుగా విద్యుత్ ఆర్టిజన్స్ టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉన్న జనగామ జిల్లా విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికీ ఐదవ రోజు చేరుకున్న సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడుతూ పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్స్ నీ వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయలేదు ఆర్టిజన్స్ కి మోసం చేసిందని ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వెన్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20,000 మంది ఆర్టిజన్స్ కార్మికుల గత 20 సంవత్సరాల కాలం నుండి పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు ఉచిత విద్యుత్తు గహ జ్యోతి లాంటి పథకాలతో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి మంచి గుర్తింపును చేస్తున్న కార్మికులు ఆర్టిసీ కార్మికులు అన్నారు. సంస్థ కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా నిరంతరం విద్యుత్ సేవలు అందిస్తున్నారని ఈ క్రమంలో వేలాదిమంది ఆర్టిజన్స్ తమ ప్రాణాలు కోల్పోతున్నారని వారన్నారు. విద్యా అర్హతను బట్టి జేఎల్ఎం జెపిఏ జూనియర్ అసిస్టెంట్ సబ్ ఇంజనీర్ ఆఫీస్ సబార్డినేట్లతోపాటు చదువుకు తగ్గ పోస్టులను ఇవ్వాలని వారు కోరారు. ఆర్టిసన్స్ కి కాన్వర్షన్ ఇవ్వడం వలన విద్యుత్ సంస్థ పైన గాని రాష్ట్ర ప్రభుత్వం పైన గాని ఎలాంటి ఆర్థిక భారం లేదన్నారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ ఉండడం కూడా సరైనది కాదని దీనిని వెంటనే మార్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజెన్స్ కి ఇంక్రిమెంటు గ్రేడ్ ప్రమోషన్ కూడా ఇవ్వాలని స్టాండింగ్ ఆర్డర్స్ ఉన్న ఇంతవరకు ఏవి అమలు కావడం లేదు అన్నారు. ఆర్టిజన్స్ చేస్తున్న న్యాయమైన కోరికలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యను పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అనంతరం ఆర్టిజన్స్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.

ఈ కార్యక్రమంలో టీవీ ఏసి జేఏసీ నాయకులు చైర్మన్ మాట్ల ప్రభాకర్, కన్వీనర్ జక్కుల యకూబ్, కో చైర్మన్ బాల్నె సురేష్, వెంకన్న, సిద్దులు, తిరుపతి, ఎల్లారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, శేఖర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల వసతులపై ప్రత్యేక డాక్టర్ల బృందం సమీక్ష

నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరు రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతులను సమీక్షించేందుకు గాను భారత ప్రభుత్వం పాపులేషన్ రిసర్చ్ సెంటర్ గాంధీ గ్రామ్, తమిళనాడు బృంద సభ్యులు డాక్టర్ రాజకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లు శనివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, ప్రధాన మంత్రి సురక్షిత్ మాతత్వ అభియాన్, టిబి, ఇతర ఆరోగ్య ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో తెలుసు కోవడంతో పాటు, రికార్డులను పరిశీలించారు .అనంతరంవైద్యాధికారులు, సిబ్బంది తో చర్చించి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య జిల్లాలో కార్యక్రమాల అమలు, ఆరోగ్య సూచికలను, మౌలిక వసతులను వారికివివరించారు. బంద సభ్యులు ఆసుపత్రి పరిసరాలను, పిహెచ్ సి నుండి ఉప కేంద్రాలకు ఉన్న దూరం రిఫరల్ విధానం, 102,108, ఆర్ బిఎస్‌కే సేవలను తెలుసుకున్నారు.

తమిళనాడు వైద్య బృందం సభ్యులు డాక్టర్ రాజకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నదని, డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఏ.అప్పయ్య, డాక్టర్ హిమబిందు పిఓ డిటిసి ఓ , మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, జునైద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు, కుంటలు నింపేందుకు చర్యలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల పరిధిలోని అశ్వరావుపల్లి కుడికాలువ పనులను పూర్తి చేసి చెరువులు ,కుంటలు నింపేందుకు చర్యలు తీసుకుంటామని మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని నెల్లుట్ల గ్రామం మీదుగా వెళ్ళు 16 ఎల్, నాగరం గ్రామం మీదుగా 17ఎల్, కళ్లెం గ్రామం మీదుగా 18ఎల్, 19 ఎల్, కాలువ, మాణిక్యపురం మిదుగా 20 ఎల్ ద్వారా సిరిపురం, జీడికల్ గ్రామాలకు వేళ్ళు కాలువలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి సంబంధిత శాఖ డీఈ రవికుమార్ తో కలిసి పరిశీలించి ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి అన్నిగ్రామాల చెరువులు కుంటలు నిండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర దిలీప్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ , జీడికల్ ఆలయ చైర్మన్ ఏలే మూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, జిల్లా కార్యదర్శి దామేర నాగరాజు, మాజీ సర్పంచులు బొట్ల భాస్కర్, దూసరి గణపతి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదర్పల్లి విజయ భాస్కర్, కాటం కుమార్, మాజీ ఎంపీటీసీ గవల మల్లేశం, టాక్స్ డైరెక్టర్ వేముల కష్టారెడ్డి, నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, ఆంజనేయులు, పిట్టల రాజు, రాగం నారాయణ, గైని ప్రవీణ్, ముమ్మాటి శ్రీనివాస్, మబ్బు రమేష్, దేవరాయరాజు, కిషోర్, ఏఈ లక్ష్మణ్‌లు ఉన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ పాఠశాల వరకు రెవెన్యూ అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి నూతనంగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఓటర్ ఐడికార్డులు అందించారు. అనంతరం హై స్కూల్ లో విద్యార్థులు, మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలని యువతను ఉత్తేజ పరిచే విధంగా అవగాహన కల్పించే విధంగా ప్రోగ్రాం ద్వారా అందరికీ ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచేలా చేయుచున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు ని వినియోగించుకోవాలని భారత ఎలక్షన్ కమీషన్ పుట్టిన రోజు కావున ఈ రోజున జరుపుకుంటున్నామని తెలియ చేసినారు. ఎలక్షన్ కమీషన్ వారు జారీచేసిన ప్రతిజ్ఞను అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, బూత్ లెవల్ అధికారులు, రెవిన్యూ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ బూత్ స్థాయి అధికారినిగా సాజిదా

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సాజీద బేగం ఉత్తమ బూత్ స్థాయి అధికారిని గా ప్రశంస పత్రం అందుకుంది. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అవార్డులను అందించారు. ఎలక్షన్ విధుల్లో, నూతన ఓటర్లను గుర్తించి ఓటర్లకు సకాలంలో సేవలు అందించినందుకు ఈ అవార్డు అందించారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎలక్షన్ అధికారుల చేతుల మీదుగా సాజీదాబేగం ప్రశంషా పత్రాన్ని అందుకుంది. ఈ అవార్డు కి సహకరించిన తహశీల్దార్, సూపర్వైజర్ లకు సాజిదా కృతజ్ఞతలు తెలిపింది.

ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్

నవతెలంగాణ-దామెర

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్, డీఆర్ఓ చేతుల మీదుగా పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఉత్తమ అవార్డును తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి. ఉత్తమ సూపర్వైజర్‌గా జూనియర్ అసిస్టెంట్ మురళి, ఉత్తమ బిఎల్‌ఓగా పులుకుర్తి ఆశా వర్కర్ రమణిలు అందుకున్నారు.

కడిపికొండ పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్యాశాఖ ఆదేశానుసారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శనివారం ప్రాథమిక పాఠశాల హరిజనవాడ కడిపికొండలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చుంచుకాల లింగారావు అపార్ (ఏపిపిఏఆర్)పై అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఎండి సర్వర్ పాషా, దొగ్గల శ్రీనివాస్, అయేషా బేగం, రజిత, నాగేశ్వరి, సోనీ, బి.లలిత, బండారి అరుణ్, అఖిల్, విద్య, భవాని, గౌతమ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న బిఎల్ఓ, రికార్డ్ అసిస్టెంట్

నవతెలంగాణ-నడికూడ

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నడికూడ మండల పరిధిలోని ధర్మారం (ఇప్పల పల్లి)కి చెందిన అంగన్వాడి టీచర్ చింతల అనిత జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ బిఎల్‌ఓగా, మండల రెవెన్యూ కార్యాలయం పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ ఉత్తమ సూపర్వైజర్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ అవార్డుకు సహకరించిన మండల తహసిల్దార్ నాగరాజు, సూపర్వైజర్లు, తోటి బిఎల్ఓ లకు కతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ బిఎల్ ఓ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండలం వనమాల కనపర్తిలో మడ్డి యాదగిరి గౌడ్ మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు భౌతిక దేహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, పోలేపల్లి బుచ్చిరెడ్డి, మనుపాటి రాజు, గద్దల సుమన్, మెరుగు రాధిక, శ్రీనివాస్, రిపీక వినయ్, పోలేపాక వినయ్ కుమార్‌లు పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నేమ్‌బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-సర్వేట్ట

మచ్చుపహాడ్ గ్రామంలో హైస్కూల్లో చదువుకున్న 2004 -05 ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పూర్వ విద్యార్థులు స్కూలుకి నేమ్ బోర్డును శనివారం అందజేశారు. స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఐడి కార్డ్స్ ను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గుండేటి రామచందర్ అందించేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుల్లో, క్రీడల్లో రాణించి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఫ్రెండ్స్‌యూత్ పక్షాన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యూత్ సభ్యులు రామచందర్ గౌడ్, అంబేడ్కర్, రాజు, యువజననాయకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు అల్పాహార వాస్విక్ ఫౌండేషన్ పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచనల మేరకు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి స్పందించి జనరల్ సెక్రటరీ మహేష్ తమ్మడి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవీన్తో కలిసి దగ్గర్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల గురించి ఆరా తీయగా ఘట్కేసర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 110 కి పైగా ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకుని మధ్యాహ్నం వరకు పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి వెనువెంటనే వారికి అల్పాహారం పండ్లు పంపిణీ చేసి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించినన్ని రోజులు ఇదే విధంగా ప్రతిరోజు పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చి అందుకు తగిన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలియజేశారు.

జీడబ్ల్యూఎంసి అధికారులతో కడియం సమీక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ లోని రాంపూర్, 64వ డివిజన్ లోని ఉనికిచర్ల గ్రామాలలో పెండింగ్ సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో బల్దియా అధి కారులు, రాంపూర్, ఉనికిచర్ల గ్రామాల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాంపూర్, ఉనికిచర్ల గ్రామాలలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, తాగు నీరు, పెన్షన్లు, స్మశాన వాటికల సమస్యలపై అధికారులు, నాయకులతో చర్చించారు. గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ ఉనికిచర్ల గ్రామంలో పెన్షన్ దారుల సమస్యను వేంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 46, 64 డివిజన్ల పరిధిలోని రాంపూర్, ఉనికిచర్ల గ్రామాల సమస్యలపై అధికారులు, గ్రామస్తులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యూ ఎం సి ఈఈ సంతోష్, కాజీపేట జోన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఉనికిచర్ల గ్రామం నుండి మహేందర్, స్వామి, రాజేందర్, బాబు, మధుపాల్ రెడ్డి, రాంపూర్ గ్రామం నుండి హనుమంతరావు, బిక్షపతి, రాజు, ప్రదీప్, దేవేందర్ రావు, ప్రభాకర్, రాజేష్, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
ఆదివారం జనవరి 26, 2025



విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ -నర్సంపేట

యువ యూత్ సర్వాపురం ఆధ్వర్యంలోమునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025 సీజన్-1 విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. శనివారం పట్టణంలోని సర్వాపురంలో ఇటీవల జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో 24 జట్టులు పాల్గొన్నాయి . ఫైనల్ మ్యాచ్ లో గెలిచిన విజేత సురేష్ 11 కాజీపేట జట్టుకు ప్రథమ బహుమతిని మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి రూ.60 వేల 116ల నగదును, కప్ ను అందజేయగా ద్వితీయ బహుమతి విజేత యంగ్ బ్లడ్ నర్సంపేట టీంకు రూ. 30 వేల16 నగదును షీల్డ్ లను అందజేసిన శీలం ఎల్ల గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడల నిర్వాహకులు బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, రామవరం మాజీ సర్పంచ్ కొడారి రవి, శీలం భాను ప్రసాద్, మునిగాల రాజు రెడ్డి, దుబ్బాక నరసింహ రెడ్డి, పుట్టపాక దేవరాజ్, కొంకీస ముఖేష్, యువ యూత్ సభ్యులు సర్వాపురం, పట్టణ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.



ఆలయ అభివద్ధికి ఎంపీ కావ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివద్ధి కి వరంగల్ ఎంపీ కడియం కావ్య మరియు ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లను శనివారం ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.వారు తమవంతు సహాయంగా ఆలయ ఆవరణలో సుమారు 15 లక్షల విలువగల కళ్యాణ మండపం, సీసీ రోడ్లకు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని ఆలయ ఛైర్మెన్ బెల్లం రాధిక-రాజు తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆలయ ప్రాంగణంలో సిసి ఫ్లోరింగ్‌తో పాటు 10లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట తాహసిల్దార్ విజయసాగర్ అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు ఓటు ప్రాముఖ్యత పై అంబేద్కర్ సెంటర్ వద్ద అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, వర్ధన్నపేట సర్కిల్ సీఐ శ్రీనివాస్, ఎంపీడీఓ, వెంకటరమణ ఎంపీఓ, ధనలక్ష్మి, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలలోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకటనారాయణ, నాళం యకాంబ్రరం, ఇద్దరు ఇటీవల తాడిచెట్టు పై నుంచి క్రింద కాలు విరుగగా శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు.అనంతరం పర్వతగిరికి చెందిన రంగు సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగిలాల్, కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లోని ఫిర్యాదు పెట్టెల తనిఖీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, బీసీ హాస్టల్, మండలంలోని మూడుచెక్కలపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మార్వో ముప్పు కృష్ణ శనివారం పాఠశాలలో నిర్మించిన ఫిర్యాదు పెట్టెలను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టెలో రెండు ఫిర్యాదులు, బీసీ హాస్టల్లోని ఫిర్యాదుల పెట్టెలో ఫిర్యాదులు లేవు, బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరు ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. విద్యార్థులు అందించిన ఫిర్యాదులను పై అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తల్లిదండ్రులే కీలకం

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో తల్లిదండ్రులే కీలకమని జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. స్థానిక పాఠశాలలో శనివారం నెలవారి పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాల్సిన బాధ్యత పేరెంట్స్ మీద కూడా ఉందని సూచించారు. విద్యార్థుల భద్రత తల్లిదండ్రుల పాత్ర గురించి చర్చించారు.ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతిని చర్చించారు. తల్లిదండ్రుల ఉప స్థితి మెరుగు పడాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ

నవతెలంగాణ-సంగెం



జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలోనే ప్రజలతో పాటు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఓటు ప్రజల ఆయుధమని, నిష్పాక్షపతంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మిమండల ప్రత్యేక అధికారి రమేష్ ,తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ రవీందర్, ఏ ఓ యాకయ్య, సి ఐ రాజ గోపాల్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మండల పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి సంక్షేమ పథకాల అమలుకు అట్టహాసంగా శ్రీకారం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు.సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలో నూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గంద రగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్ల ను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నా లుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశం తో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేత త్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏపీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్ధి దారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా జాబితాలో నూటికి నూరుశాతం అర్హులు మాత్రమే ఉండేలా సరిచూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అ న్నారు. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చా లని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాల ద్వారా తప్పనిసరి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమ ర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.



ఓటు అమ్ముకుంటే దేశ అభివృద్ధి కుంటు

నవతెలంగాణ-పర్వతగిరి

ఓటును అమ్ముకుంటే దేశ అభివద్ధి కుంటుపడుతుందని స్థానిక తహసీల్దార్ టి వెంకటస్వామి అన్నారు. 25 జనవరి ఓటర్స్ డే సందర్భంగా మండలం లోని ఏబి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల తో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటుహక్కు,నమోదు చేసుకోవడపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటును నమ్ముకుంటే మనలాంటి ప్రజాస్వామ్య దేశం బాగుపడుతుందని ఒకవేళ ఓటును అమ్ముకుంటే దేశం కుంటుపడుతుందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.అలాగే మండల కేంద్రం లోని జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యం లో మాక్ పోలింగ్ నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాస రచన,క్విజ్, డిబెట్, పోస్టర్ మేకింగ్, స్కిట్ పోటీలు నిర్వహించారు.మండలంలోని ఏనుగల్ జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, మండలంలోని చింతానెక్కొండలో హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు.అనంతరం వయో వద్ధులకు ఆయన ఘన సన్మానం చేశారు.

నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి



ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కష్ణ, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్, 3) బిజిని వేముల వెంకటయ్య, 4) దరామ్సోత్ శ్రీను, 5) తేజావత్ శివ, 6) గుగ్లోత్ వీరన్న, 7) ఉడుతా మల్లెష్, 8) ఎర్రగొల్ల అజయ్‌గా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. ప్రధాన నిందితుడు మణికాల కష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే ఆదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని,ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడ్కెన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయులు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడ్కెన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు. నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్లు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హెూంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.



గంజాయి పట్టివేత

నిధితులను రిమాండ్ కు పంపిన పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద గంజాయి అమ్ముతున్నట్లు అనుమానించిన పోలీసులు గుర్తించిన పోలీసులు అన్నారిగూడెం గ్రామం, మోతే మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన మండవ సాయిని ఏ1 నిందితుడిగా కూరపాటి ఎల్లయ్య బోడబండ్ల గూడెం గ్రామం, మోతే మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన కూరపాటి ఎల్లయ్య ను ఏ 2 నిందితుడిగా అరెస్ట్ చేసి గంజాయి వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని శనివారం రిమాండ్ కు తరలించినట్లు సిఐ రాజగోపాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఈదునూరి శ్రీనాథ్ డిమాండ్

నవతెలంగాణ-నెక్కొండ

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 వసంతాలు పూర్తి చేసుకోనున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకునే గణతంత్ర వేడుకల్లో ప్రపంచ విజ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా పెట్టాలని అంబేద్కర్ యువజన సంఘం మాజీ నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి శ్రీనాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో శ్రీనాథ్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనకు అంబేద్కర్ అహర్నిశలు కషి చేశారని, అలాంటి మహానాయకుని చిత్రపటం లేకుండా గణతంత్ర వేడుకలు నిర్వహించడంలో అర్థం లేదని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన హెచ్చరికలు జారీ చేస్తూ, అంబేద్కరుడి చిత్రపటాలతో గణతంత్ర వేడుకలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఓటరు ప్రాముఖ్యత ముఖ్యం

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొనీ ఓటర్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేపట్టారు. ఓటరుల ప్రాముఖ్యతను వివరించారు. మాంక్ ఎలక్షన్, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ప్రిన్సిపల్ మమత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని రజిత, జ్యోతి, ఉపాధ్యాయుని, సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు.

చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంగెం



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంతో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు ప్రజల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. అందుకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీఆర్, కందగట్ల నరహరి, బొల్లబోయిన కిషోర్, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చనాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్, మెట్టుపల్లి బాబు,వెంకటయ్య,కాగితాల జగన్నాథచారి, పేర్ల రాజు, జున్న రాజమల్లు, జున్న రమేష్, కావటి రాజు, చిర్ర సునీల్, తదితరులు పాల్గొన్నారు.



ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఇద్దరికి తీవ్ర గాయాలు...

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన మండలంలోని మగ్దుంపురం గ్రామ శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చెన్నారావుపేట-నర్సంపేట ప్రధాన రహదారిపై సంఘటన జరిగింది. కొత్తగూడ మండలం కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి చెన్నారావుపేట వైపు తన ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామానికి చెందిన జలిగం రంజిత్ కుమార్ చెన్నారావుపేట నుండి నర్సంపేట వైపు వెళ్తున్నాడు. జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోకి రాగానే చెన్నారావుపేట-నర్సంపేట ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది తీవ్ర గాయాల పాలైన కుమారస్వామి, రంజిత్ కుమార్‌లను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

వృద్ధుల మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ నగరంలోని హెూటల్ గ్రాండ్ గాయత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రామకృష్ణలు మాట్లాడుతూ వృద్ధులు నిత్యం ఎదుర్కొనే ఆందోళన, భయం, నిరాశ, కోపం, పగబట్టడం లాంటి రుగ్మతలను పోగొట్టుకోవాలని, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలన్నారు. ఇంటిలో బయట వచ్చే పరిస్థితులను గమనించి మనసును అదుపులో ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. గుడ్ గవర్నర్స్ అధ్యక్షుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ వద్దులు ఆత్మబలంతో ఉండాలని చిన్నచిన్న అంశాలకు ఆందోళనకు గురికావద్దన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ వృద్ధులు శాస్త్రీయ దృక్పథంతో జీవిస్తూ, బాబాలు చెప్పే మోసాలను నమ్మకుండా అలోపతి మందులను వాడుతూ ఆరోగ్యంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం భాస్కర్‌రావు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి సదానందం సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ప్రతినిధులు పతంగి సరోజన, రాజమౌళి, సత్యానారాయణ, నరసింహ రాములు హెల్ప్ ఏజ్ ఇండియా కోఆర్డినేటర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



పీఎం ఎస్ఆర్ఐ పథకానికి గుడిబడి ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైసింగ్ ఇండియా (పిఎం ఎస్ఆర్ఐ) పథకానికి కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి) ఎంపిక కావడం పట్ల వివిధ పార్టీల నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శనివారం బిజెపి నాయకులు పాఠశాలలో విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి అసమానతలు లేని సమాజ నిర్మాణానికి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా అనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో ఎంపికైన పాఠశాలలకు ఐదు సంవత్సరాల కాలంలో సంవత్సరానికి రూ.20లక్షల చొప్పునకోటి రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోక్ కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని లిపులిపాటి కళాశాల యూనిట్ మహాసభలి కన్వీనింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్‌లిఅధ్యక్షతన నిర్వహించిన సభలో అతిథిగా లిగుగులోతు సూర్య ప్రకాష్‌లి హాజరై మాట్లాడార తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ విడుదల చేయాలని, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో సమ్మె చేపట్టినప్పటికీ ఇప్పటివరకు విడుదల చేయకపోవడం విద్యార్థుల పట్ల నిరంకుశ ధోరణి అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 30శాతం బడ్జెట్ కేటాయించి విద్యాభివద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పి కొడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరంయూనిట్ మహాసభ అధ్యక్ష కార్యదర్శులుగా పవన్, గణేష్, గర్ల్స్ కన్వీనర్ గా నందిని నియమించారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బానోతు సింహాద్రి, కాలేజీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్, గణేష్,వినయ్, చరణ్,మురళీ,అజయ్,భారత్ పాల్గొన్నారు.

కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-ఇనుగుర్తి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులు అందుకున్నారు.ఎంపీ రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ను శుక్రవారం సాయంత్రం కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు.ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.

దాతల సహకారం అభినందనీయం : ఎంఈఓ

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. పోచారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత బానోత్ సురేందర్ నాయక్ తన సొంత ఖర్చులతో శనివారం టీషర్టులు అందజేశారు. అనంతరం చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, గ్రామ ప్రత్యేకాధికారి శేషావల్లి తో కలిసి ఎంఈవో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నేడు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. మన ఊరు -మన పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాల విద్యార్థులకు టీషర్టులు అందించిన దాత సురేందర్ నాయక్ కు పలువురు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి మణి కుమార్, ఉపాధ్యాయుడు మురళి, ఏపీసీ బానోత్ సునితా సీతారాం నాయక్, అంగన్వాడీ టీచర్ ఝాన్సీ, సీఆర్పీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మైక్ సెట్ బహుకరణ

నవతెలంగాణ-తొర్రూరు రూరల్

తొర్రూరు మండలంలోని అమ్మాపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దం పెద్దిరెడ్డి-శిరీష దంపతుల తల్లిదండ్రులు ముద్దం సత్తిరెడ్డి-ఎల్లమ్మల జ్ఞాపకార్థం సూరం ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ముద్దం సోమిరెడ్డి శనివారం అమ్మాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బందానికి మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వ ర్లు, ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, నాగ మల్లయ్య, సారయ్య, సునీత, గౌసియా మరియు ముద్దం విజయ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా కాబోయే భారత పౌరులుగా విద్యార్థులకు రాజ్యంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి అని సొసైటీ ఫర్ పీస్ తొర్రూర్ వారి ఆధ్యర్యంలో ఉన్నత పాఠశాల అమ్మాపురం గ్రామంలో శనివారం భారత రాజ్యాంగం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో విజేతలకు బహుమతి ప్రదానం చేయబడుతుందని సొసైటీ కార్యదర్శి న్యాయవాది పోడకంటి యాకాంబ్రం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బందం సొసైటీ ఆర్గనైజర్ న్యాయవాది బోడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి లో జరుగు సిపిఐ (ఎం)4వ రాష్ట్ర మహాసభలకు తొర్రూరు నుండి సిపిఐ(ఎం) నాయకులు శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ బొల్లం అశోక్, ఎండి యాకూబ్, నాయకులు మరక సాంబయ్య, దర్గయ్య, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకన్న, జమ్ముల శ్రీనివాస్, ధరావత్ యాకన్న, యనమల క్రాంతి కుమార్, కొమ్మనబోయిన యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ మండల సంక్షేమ సంఘం కమిటీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని వద్దిరాజు మెమోరియల్ పార్కులో ఇనుగుర్తి మండల నూతన ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. నూతన ముస్లిం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నబి సాహెబ్, కోశాధికారిగా ఎండి.రహీం, కార్యదర్శిగా అమీర్, ఉపాధ్యక్షులుగా జలీల్, యాకుబ్ పాషా, గౌరవ సలహాదారులుగా అమీర్, షాబుద్దీన్, సలీం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎస్కే యాకూబ్ పాషా, ఆడిట్ సభ్యులుగా సయ్యద్ రసూల్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ చిచ్చు

నవతెలంగాణ-టేకుమట్ల

గత పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనంతో పేదల సంక్షేమాన్ని విస్మరించడం వల్లే నేడు గ్రామాల్లో ఇన్ని సమస్యలకు కారణమని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుం దని, ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవని ఎవరు అనవసరంగా ఆం దోళనలు చెందవద్దని ప్రజలను తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం.జిల్లా వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు అడేపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, ఎడ్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య, కోయల చిరంజీవి, వంగ నరేష్, మంద రవి, ఎంబడి రాయమల్లు, బొల్లి పైడి, ఫరూక్ పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్ఓగా పిడుగు రాజు

నవతెలంగాణ-ఐనవోలు



15వ జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్భంగా మండలంలోని పెరుమాండ్లగూడెం బీఎల్ఓ పిడుగు రాజుకి ఉత్తమ బిఎల్ఓగా జిల్లా కలెక్టర్ శారదా దేవి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. గ్రామస్తులు అభినందించారు.

2 కే రన్‌లో బాల, బాలికల ఉత్తమ ప్రతిభ

అభినందించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా బాల, బాలికలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం కొరకు శనివారం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ అధ్యక్షతన, స్థానిక మంత్రి సీతక్క చేతుల మీదుగా 2కే రన్ పోటీలు నిర్వహించారు. అందులో తాడ్వాయి మండలానికి చెందిన బాల బాలికలు, బాలికల, బాలుర విభాగాలలో ఉత్తమ ప్రతిభలను కనబరిచారు. బాలికల విభాగంలో తాడ్వాయి మండలంలోని వెంగళాపూర్ గ్రామానికి చెందిన తెల్లం ప్రియాంక, బాలుర విభాగంలో తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కుర్సం రవి, అనే ఇద్దరు ప్రథమ స్థానాలలో గెలిచి, ఉత్తమ ప్రతిభ కనపరిచారు. వీరికి ఒక్కొక్కరికి 7000 రూపాయల చొప్పున మొత్తం ఇద్దరికీ కలిపి 14000 రూపాయల నగదు బహుమతిగా అందజేశారు. కాగా అదే కాల్వపెల్లి గ్రామానికి చెందిన మడకం భీమయ్యను మంత్రి సీతక్క చేతుల మీదగా స్పెషల్ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా పస్రా సిఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డిలు, మండల అధికారులు, ఆదివాసి సంఘాల నేతలు, మండల నాయకులు ప్రశంసించారు.

ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభలను విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు

వతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 29న జరిగే ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ పట్ల మధు పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాసభ ల కరపత్రాలను ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం మహబూబాబాద్ జిల్లాలోని విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు.. ఈ మహాసభలలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తు ఎస్ఎఫ్ఐ ఉద్యమం గురించి చర్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులకు గుండ్ల రాకేష్, పట్టణ నాయకులు చందు సురేష్ వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం సేవలో... లెక్కల గురువు పెరుమాండ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా.మరిపెడ సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాలలో లెక్కలు మాస్టారుగా పనిచేయుచున్న పెరుమాళ్ళ శ్రీనివాసులు.. సేవలను గుర్తించి పాఠశాల జడ్ఓ రిఫరెన్స్ మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించడం అభినందనీయం. ఈ మేరకు ఉత్తర్వులు మహబూబాద్ జిల్లా కలెక్టర్ కి అందినట్లు సమాచారం. గత ఐదు సంవత్సరాల నుండి మరిపెడ పాఠశాల యందు ఉపాధ్యాయుడిగా ప్రిన్సిపాల్ గా తిరిగి మళ్ళీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాలు తన సబ్జెక్టు నందు సాధించడం జరిగినది. తను వచ్చిన దగ్గర నుండి విద్యార్థులు మునుపెన్నడూ లేని విధంగా 100శాతం ఫలితాలు సాధించారు. విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి కషి చేయడం జరిగినది. అదేవిధంగా ప్రిన్సిపల్ గా ఉంటూ మహబూబాద్ జిల్లా నుండి ఎన్నో గ్రామాలు తిరిగి స్టడీ సెంటర్స్ ను నెలకొల్పడం గురుకులాలలో ప్రవేశాల కొరకు విపరీతమైన ప్రచారాన్ని చేసి మెరుగైన విద్యార్థులకు అడ్మిషన్ వచ్చేలాగా కోచింగ్ ఇవ్వడం జరిగినది. రూరల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్స్ పెంచడం కొరకు స్టడీ సెంటర్స్ ను నేలకొల్పడం విద్యార్థులకు చాలా ఉపయోగపడ్డది. కరోనా సాయం సమయంలో విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి బోధనా తరగతులు చెప్పడం, తాను ప్రిన్సిపల్ గా ఉన్నప్పుడు ఐఐటి జేఈఈ కాలేజీలలో సెంట్రల్ యూనివర్సిటీ ఢిల్లీ నందు వివిధ కోర్సులలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అప్పటి కలెక్టర్ గౌతం(ఐఏఎస్) సహకారం మేరకు తన కళాశాల విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ చేయడం జరిగినది.పాఠశాల యందు విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో అదే విధంగా సమాజంలో ఉన్న దాతల సహకారంతో పాఠశాలలో మంచి సౌకర్యాలు నెలకొల్పారు. దాతల సహకారంతో పాఠశాల కళాశాల విద్యార్థుల కొరకు జిమ్ ఏర్పరచడం జరిగినది. తాను ప్రిన్సిపాల్ గా పని చేయుచున్నప్పుడు 13 మంది విద్యార్థులకు సి ఓ ఈ కళాశాలలో సీట్లు సాధించి రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా మరిపెడ గురుకులంనకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం జరిగినది. అప్పటి కార్యదర్శి ఇతని సేవలకు మెచ్చి 2021 సంవత్సరంలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగినది.

గురుకుల విద్యార్థుల స్పందన ...

మరిపెడ బంగ్లా స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల దగ్గర మూలమలుపులో రోడ్డుపైన ఏర్పడిన గుంటల కారణంగా అక్కడ వరుస ప్రమాదాలు జరిగి ఒక బైక్ పై వెళుతున్న వ్యక్తి గుంటలో పడి చనిపోయాడు, ఒక లారీ - ఆర్టీసీ బస్సు ఢీకొని బస్సులో ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. లారీ బస్సు లకు పెద్ద మొత్తంలో డ్యామేజీ జరిగినది, ఒక వడ్ల బస్తాల లారీ కిందపడి డ్రైవర్ కు ప్రమాదం జరిగి పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగినది, అదేవిధంగా ఒక డీసీఎం వ్యాన్ - లారీ ఢీకొని డీసీఎం డ్రైవర్ కు కాళ్ళు విరిగినవి ఇలా మొత్తంగా కోటి రూపాయల పైగా ఆస్తి నష్టం జరిగినది, అదేవిధంగా దాదాపుగా 20 మంది ప్రయాణికులకు పైగా గాయాలైనవి.వరుసగా జరుగుతున్న ప్రమాదాలకు మానవతా దక్పథంతో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు స్పందించి ప్రమాదాలకు కారణమైన రెండు గుంటలను గులకరాళ్ళతో మట్టితో తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగినది. శ్రమదానం చేసిన విద్యార్థులను స్థానిక ప్రిన్సిపాల్ దయాకర్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ స్పందించి ఇక్కడ మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

సమిష్టిగా కృషిచేసి ఆర్థిక అక్షరాస్యత సాధిద్దాం

ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్

నవతెలంగాణ-మరిపెడ

సమిష్టిగా కషి చేసి ఆర్థిక అక్షరాస్యత సాధించి పేద,నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుటకు ప్రగతి సేవా సమితి తో కలిసి నడవాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ కోరారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, గిరిపురం, వెంకంపాడు, బావోజిగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో నడుస్తున్న పొదుపు సంఘాల ఏర్పాటు, నిర్వహణ, పొదుపు సంఘాల నాయకుల పనితీరు, సంస్థ కార్యక్రమాలను పరిశీలించి, పలువురి నాయకులకు సంస్థ ఆద్వర్యంలో చేయబోయే పలు సేవా కార్యక్రమాలపై అవగహన కల్పించారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రగతి సేవాసమితి అందుబాటులో ఉండి విద్య వైద్యం,ఆర్థిక, నైపుణ్య శిక్షణతో పాటు పలు రకాల సేవలను అందిఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న,మరిపెడ మండల ఇంచార్జీ కో ఆర్డినేటర్ జినక సువార్త,అబ్బాయిపాలెం,భావోజిగూడెం,వెంకంపాడు, గిరిపురం విలేజ్ కో ఆర్డినేటర్ లు తప్పెట్ల సతీష్, పట్ల రాధ,వివిధ గ్రామాల నాయకులు పట్ల మల్లయ్య, జినక క్రిష్ణమూర్తి, మిడతపల్లి కరుణాకర్, మదారపు రాములు, పట్ల రామక్రిష్ణ, పట్ల వంశీ, భాషిపంగు శ్రీను, ఈనపెల్లి వెంకటమ్మపట్ల లచ్చయ్య, ఈనపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

జంపింగ్ ప్రాక్టీస్‌లో బీఆర్ఎస్ క్యాడర్ !

సోషల్ మీడియా ను నమ్ముకున్న బిఆర్ఎస్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

స్థానిక ఎన్నికలను మరో రెండు నెలల్లో నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ నెలతో మున్సిపాలిటీల పదవికాలం కూడా ముగుస్తుంది. ఇప్పుడు వారంతా మళ్లీ తమను ప్రజాప్రతినిధులను చేసే పార్టీల కోసం వెదుక్కుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫాలోమంటూ అందరూ ఆ పార్టీలో చేరిపోయి స్థానిక ఎన్నికలలో పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీతో సాధ్యం కాదని ఇతర పార్టీలను చూసుకుంటున్నారు. గ్రామాల్లో అత్యధికంగా ఇప్పటికే కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కొంత మంది చేరిపోయారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత చాలా మంది మున్సిపల్ స్థాయి నేతలు కాంగ్రెస్ కు వెళ్లిపోయారు. ఇప్పుడు కొంత మంది బీజేపీ వైపు చూస్తున్నారు. వచ్చే రెండు నెలల్లో బీఆర్ఎస్ నుంచి క్యాడర్ వలస చాలా ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి చాలా కీలకం. పార్లమెంట్ ఎన్నికల నాటి ఓటు బ్యాంకే వచ్చినా.. అంత కంటే తక్కువ వచ్చినా పరిస్థితి మరింత విషమిస్తుంది. సోషల్ మీడియా ఆధారంగా చేసుకుని బీఆర్ఎస్ చేస్తున్న యుద్ధంలో పస లేదన్న భావన వస్తుంది. అందుకే పార్టీ క్యాడర్ ను కాపాడుకుని స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. పోటీ కాంగ్రెస్,బీజేపీ ల మధ్య కనిపిస్తే ..బీఆర్ఎస్ ఓటు బ్యాంకు అంతా బీజేపీకి షిఫ్ట్ అయిందన్న భావన వస్తుంది. అదే జరిగితే జరగరాని నష్టం జరుగుతుంది.

అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు

పాడవుతున్న వాహనాలు - అనారోగ్యం పాలవుతున్న జనం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఆయా రోడ్లపై ప్రయాణం అంటే సర్కస్ లో ఫీట్లు చేసినట్లే. ఆయా రోడ్లపై ప్రయాణం అంటే నరకయాతనే. వాహనాలు కొనుగోలు చేసిన అతికొద్ది రోజులకే మరమ్మత్తులకు వచ్చి మెకానిక్ షెడ్లకు చేరుకుంటున్నాయి. ఇక ప్రయాణిస్తున్న జనం పరిస్థితి ఆగమ్య గోచరం. ప్రయాణికులు అనారోగ్యం పాలవుతున్నారు. ఆస్పత్రులకు చేరుకుంటున్నారు. వైద్యం పేరిట వేలాది రూపాయల ఖర్చు తప్పడం లేదు. నిజానికి జిల్లా కేంద్రానికి మారుమూలన ఉన్న ప్రాంతాలు కూడా 100 కిలోమీటర్ల లోపే. ఆ రోడ్లు పంచాయితీ శాఖ పరిధిలోకి వస్తాయా, రోడ్లు భవనాల శాఖ చూసుకుంటుందా అనేది సగటు మానవునికి అవసరం లేదు. కానీ అన్ని రకాల టాక్స్ లు కడుతున్న ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. అధికారులది. జనగామ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న చీటాకోడూర్ - మరిగడి, మరిగడి-గానుగుపహాడ్ క్రాస్ రోడ్డు, గానుగుపహాడ్ క్రాస్ రోడ్డు - గానుగుపహాడ్ గ్రామం ప్రాంతాలను కలిపే అంతర్గత రోడ్ల పై ప్రయాణం నరకానికి దారితీస్తుందంటే అతిశయోక్తి కాదు. మరిగడి గ్రామం నుండి పాలు, కూరగాయలు అమ్మే చిరు వ్యాపారాలు నిత్యం జనగామ పట్టడానికి ఈ దారి వెంటే వచ్చిపోతుంటారు. సైకిళ్లపై వెళ్లే విద్యార్థులకు, వివిధ కారా?నాల్లో పనిచేసే కార్మికులకు ఈ రోడ్లపై నిత్యం నత్యం తప్పడం లేదు. ఇక వడ్లకొండ - పెద్దపహాడ్ గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రోడ్డు కంకర తేలి భయంకరంగా కనిపిస్తోంది. పొరపాటున సైకిల్ పై నుండో, ద్విచక్ర పై నుండో కింద పడితే మాత్రం ఆ వ్యక్తిని కాపాడడం కష్టమే. వెంకిర్యాల - అడవికేశవాపురం గ్రామాల మధ్య ఉన్న దారిలో జిల్లా అధికారులు ఒకసారి ప్రయాణించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఆ రోడ్డు దుస్థితి గురించి ఎంత చెప్పినా తక్కువే. అడవికేశవాపూర్ నుండి మత్రిబాయి, మత్రిబాయి నుండి ఎర్రగొల్లపహాడ్ రోడ్డు కూడా కంకర తేలి భయానకంగా కనిపిస్తోంది. ఆర్ అండ్ బి అధికారులు కానీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కానీ ఆయా అంతర్గత రోడ్ల పరిస్థితిని పరిశీలించి బాగు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను తక్షణమే మంజూరు చేసేలా నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు సహకారం చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, సెక్రెటరీ సామంతుల శ్యామ్ కోరారు.శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో పత్రికా సమావేశంలో ఐజెయ్ను నాయకుల మాట్లాడుతూ...జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మండలాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే తక్షణమే వారికి ఇండ్లను మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకరించి వారికి లబ్ది చేకూరేలా సహాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించిన జర్నలిస్టులకు ఎన్నో ఆశలు చూపించిన అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం వృత్తిపరమైన ఇబ్బందులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే జర్నలిస్ట్ వృత్తిని వారి మనుగడను కాపాడడం కోసం కనీసం ఈ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు మొదటి దశలో జర్నలిస్టులకు అందేలా చూడాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సరైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

గందరగోళంగా ముగిసిన గ్రామసభలు - అర్హులైన లబ్ధిదారులకు మొండి చేయి

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలో భాగంగా రెండు గ్యారెంటీలను ఇప్పటికే పూర్తి చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది మిగిలిన 4 గ్యారంటీలను ఈ నెల 26న ప్రారంభించినట్లు ప్రభుత్వం తెలిపింది. అందుకు అనుగుణంగా ప్రజాపాలన గ్రామ సభలు ఈ నెల 21 నుండి 24 వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన4 గ్యారంటీ పతకాలు లబ్దిదారులను ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ గ్రామసభల్లో అందుకు విరుద్ధంగా నిజమైన లబ్దిదారులను ఎంపిక కాకుండా అనర్హులను ఎంపిక చేశారు అంటూ ఇందిరమ్మ గృహాల, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డు, కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు తమ పేర్లు రాకపోవడంతో అధికారులను నిలదీత సంఘటనలు గ్రామాల్లో చోటు చేసుకున్నాయి. తమ పేర్లను నమోదు చేసుకొని గ్రామసభలో తమ పేర్లు రాకపోవడం పట్ల అధికారులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికారులు తూతూ మంత్రంగా తమ ఇష్టారాజ్యంగా సర్వే చేశారని నిజమైన లబ్దిదారునికి న్యాయం చేకూరేలా సర్వే జరగలేదని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వైపు నుండి నిజమైన ప్రతిలబ్దిదారుడికి న్యాయం చేకూరుస్తామని చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎంతో ఆశతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు గ్యారంటీలకు తాము ఎంపిక అయితామని ఎదురుచూసిన లబ్ధిదారులకు నిరాశ ఎదురు వుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

జిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి రమేష్ బాబు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రమేష్‌బాబు సూచించారు. శనివారం ఎన్ఐటీ వరం గల్‌లో నేషనల్ సర్వీస్ స్కీమ్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ డ్రగ్ దుర్వినియోగం డి అడిక్షన్ పాలసీలు అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిధ్యాధర్ సుభద్ధి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రమేష్ బాబు, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్, ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ డి శ్రీనివాసచార్య,నార్కోటిక్స్ విభాగం డిఎస్‌పి సాయిదులు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐటీ వరంగల్, శివాని జూనియర్ కాలేజ్, యూనివర్సిటీ లా కాలేజ్, ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్, వాగ్దేవి డిగ్రీ ,పీజీ కాలేజ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, సుబేదారి కాలేజ్, ఆదర్శ లా కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడితే ఎదుర్కొనే సమస్యల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కి బానిసలు కాకుండా, తమ కెరీర్‌ను నాశనం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఎన్ఐటివరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిధ్యాధర్ సుభద్ధి మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్ దుర్వినియోగం కారణాల గురించి వివరించారు. కార్యక్రమం చివర్లో, విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండి బాధ్యత గల పౌరులుగా జీవిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-తొర్రూరు

జనవరి 25 జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తత్వ పోటీలు తొర్రూర్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలో చర్లపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొని ఉపన్యాస పోటీలో వర్ష శ్రీ మొదటి బహుమతిని, వ్యాసరచనలో యశశ్రీ ద్వితీయ బహుమతి ని గెలుచుకున్నారు. విద్యార్థులకు మండల తాసిల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి ఎం. బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.లక్ష్మీనారాయణచేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

కాసాని ఐలయ్య మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-గార్ల

సిపిఎం సీనియర్ నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని ఐలయ్య గుండెపోటుతో మరణించడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు గార్ల మండల పార్టీ తరపున శనివారం ఒక ప్రకటనలో విప్లవ జోహార్లు అర్పిస్తూ నివాళులు అర్పించారు. ఐలయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టు పార్టీ లు అవసరం అని భావిస్తున్న తరుణంలో ఐలయ్య మతి మార్క్సిస్ట్ ఉద్యమానికి తీరని లోటని మండల కమిటీ విచారణం వ్యక్తం చేసింది. ఖమ్మం జిల్లా ఉద్యమంలో గార్ల మండల పార్టీ సీనియర్ నాయకులు అమరులు ఐతపు మంగపతిరావు, షేక్ సత్తార్ మియా లతో కలిసి మండల పార్టీ నిర్మాణం లోను,అనేక సమస్యల పరిష్కారం కోసం, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం అభివద్ధి కి చేయడంలో ఎంతో కషి చేశారని చెప్పారు.మండల కేంద్రం లో నిర్మించిన మంగపతిరావు భవనం కార్యాలయం ప్రారంభోత్సవ బహిరంగ సభకు హాజరై ఉత్తేజిత ప్రసంగం చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

పాలకుర్తి గోశాలకు పశువులను తరలింపు

నవతెలంగాణ-లింగాలఘనపురం

అక్రమంగా హైదరాబాదులోని కబేలాలకు తరలిస్తున్న 8 ఆవులు 9 కోడెలను పాలకుర్తి గోశాల కు తరలించినట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు. మండలం లోని శనివారం జీడికల్ వద్ద పట్టుకొని పాలకుర్తి గోశాలకు తరలించడం జరిగింది. జీడికల్ చెందిన వారాల కరుణాకర్, హరి, షకీల్ అనే ముగ్గురు వ్యక్తులు వాటిని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచార మేరకు పట్టుకొని గోశాలకు తగిలించడం జరిగింది.

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహసిల్దార్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఎన్నికల విధానాల అనుసరణ బెస్ట్ ఎలక్ట్రోల్ ప్రాక్టీసెస్‌గా ములుగు తహసిల్దార్ ఎస్ విజయ భాస్కర్ ప్రశంసాపత్రం పొందారు.

ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు

నవతెలంగాణ-ములుగు

ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు అన్నారు. టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో శనివారం మంత్రి సీతక్కను ములుగు క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల అన్ని పెండింగ్ సమస్యలను వివరించి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి ఏ కుమారస్వామి, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి టి ప్రదీప్, శ్రీధర్‌రావు, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఈశ్వర్, శ్రీవాణి జయసింత, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, కార్యదర్శి భాగ్యలక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-టేకుమట్ల

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట గ్రామంలో బిఎల్ఓలు తిరుపతి, పథ్వీరాజ్, బిఎల్ఓ సూపర్వైజర్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో భారీర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో సీనియర్ ఓటర్ అయిన కొమురయ్యను శాలువతో సన్మానించి వివిధ కళలలో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలుతో ప్రశంసా పత్రాలను విద్యార్థులకు ఇప్పించ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి పోస్ట్ కార్డుల ఉద్యమం

నవతెలంగాణ-వర్ధన్నపేట



ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. మండలంలోని కడారిగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరాలు పోస్ట్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు బర్ల నాగేష్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి కంచర్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీల నుండి ఉమ్మడిగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి లక్ష ఉత్తరాల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వర్ధన్నపేట మండలం నుండి 3000 వేల పోస్ట్ కార్డులను పంపినట్లు తెలిపారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ దగ్గర భారత రాజ్యాంగ గ్రంథాన్ని దాని రూపశిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఇన్చార్జి రొడ్డ మురళీకృష్ణ మండల అధ్యక్షులు బర్ల నగేష్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కంజర్ల రంజిత్ కుమార్, మల్లేపక చంద్రమౌళి ఎల్లయ్య సురేష్ సంపత్ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ ఎంపిని కలిసిన 'మార్నేని'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవిని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో శనివారం కలిసి ఎంపికి పుష్పగుచ్ఛమందించారు. అనంతరం టీజీ క్యాబ్ బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని డైరెక్టర్లతో కలిసి 'వేం'కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిసిసిబి చైర్మెన్ అడ్డీ భోజారెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఖమ్మం డిసిసిబి దొండపాటి వెంకటేశ్వర్‌రావు, మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మెన్ ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి, నల్గొండ డిసిసిబి చైర్మెన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మెన్ కె. రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మానవతను చాటుకున్న మంత్రి 'కొండా'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డవారిని కాన్వాయ్ ఆపి మరీ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం శంభునిపేట నుండి హన్మకొండకు ఉర్సు గుట్ట మీదుగా వెళ్తుండగా జక్కులొద్ది క్రాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి వెంటనే కాన్వాయ్‌ని ఆపి గాయపడ్డ ఇద్దరినీ కాన్వాయ్‌లోని వాహనంలో ఎంజిఎం ఆసుపత్రికి తరలించాల్సిందిగా ఆదేశించారు. సకాలంలో వైద్య సేవలందించాలని ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.



ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలి:ఆర్డీవో

నవతెలంగాణ-నర్సంపేట

ప్రతి పౌరుడు ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలని ఆర్డీవో పి.ఉమారాణి అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీగా చేరుకొని మానవ హారము చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఓటు ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, తహసిల్దార్ బీ.రాజేష్ కళాశాల అధ్యాపకులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ డబ్ల్యు అర్ డీ కళాశాల ఆకస్మిక తనిఖీ

క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి,కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిసరాలను, వంటశాలను ధాన్యం నిలువలు పప్పు దినుసులు కూరగాయలు నిల్వ చేసే క్రమాన్ని పరిశీలించి వాటిని వాడుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ పప్పు దినుసుల్లో నమూనా శాంపిల్ తీసి పరిశీలించారు. అందులో నుండి చింతపండు పప్పు దినుసులు రవ్వ, బియ్యం శాంపిల్స్ తీసు కుని క్వాలిటీ వెరిఫికేషన్ చేయవలసిందిగా సంబం ధిత అధికారులను ఆదేశించారు. ముందు గా మంత్రిగారిని పిల్లలు కలర్ పార్టీ తో స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష లో మంత్రి మాట్లాడుతూ అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎడ్యుకేషన్లో ముందున్నారని గతంలో ఆడపిల్లలను ఎక్కువ చదివించినట్లయితే వాళ్లకు తగిన పెళ్లి సంబం ధాలు వెతకడంలో ఇబ్బందులు పడవలసి వస్తుం దని ఉన్నత చదువులకు ప్రోత్సహించేవారు కాదని, ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు వాళ్ల కాళ్ల మీద వాళ్ళు నిలబడే స్తోమత కలిగి ఉండాలంటే ఉన్నత చదువులు చదివించాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులకి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆ కాలంలో నేను డిగ్రీనే చేశానని ప్రస్తుతం ఓపెన్ యూనివర్సిటీలో ఎంబీఏ చేస్తున్నానని అన్నారు. చదువుల్లో పోటీతత్వం ఉంటేనే ముందు కు సాగుతారని ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని మంత్రిగారు బాలికలను ఉద్దేశించి మాటా డారు. అనంతరం ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సొంత భవనాల్లో నిర్మాణం చేపట్టుటకు స్థలాన్ని పరిశీలించి నివేది కలు సమర్పించాల్సిందిగా సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి సొంతంగా ఒక మంచి స్థానం సంపాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వాళ్ళ వాళ్ళ ఆలోచన విధానాన్ని బట్టి మీరు ఏమవుతారు అని ముందే నిర్ణయించుకుని ఆ దిశగా మీరు సాగించినట్టయితే మీ లక్ష్యం నెరవే రుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లల తో ఇంట్రాక్ట్ అయి వారు భోజన ఎలా పెడుతు న్నారు అనేది వాళ్ల మాటల్లో అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఆర్‌ఐ కీర్తన్, ఆర్ సిఓ అపర్ణ, ప్రిన్సిపల్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

'వేం'ను కలిసిన 'మార్నేని'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు హైద్రాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి గారికి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీజీ క్యాబ్ బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని డైరెక్టర్లతో కలిసి 'వేం'కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిసిసిబి చైర్మెన్ అడ్డీ భోజారెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఖమ్మం డిసిసిబి దొండపాటి వెంకటేశ్వర్‌రావు, మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మెన్ ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి, నల్గొండ డిసిసిబి చైర్మెన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మెన్ కె. రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో ఆటల పోటీలు..

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని 24వ వార్డులోని అంగన్‌వాడీ-2 సెంటర్‌లో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. శనివారం అంగన్‌వాడీ సెంటర్‌లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులు వివిధ రకాల ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దార్ల రమాదేవి, ప్రగతి మహిళా మండలి కోశాధికారి గిరగాని హైమవతి,అంగన్‌వాడీ టీచర్ గొర్రె రాధ, ఆయ గుంటి కవిత, గిరిగాని సుస్మిత, గూబల కృష్ణవేణి, రేకుల రవళి, హమీద భాను, గొర్రె దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మండల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ములుగు



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ములుగు మండల స్థానిక సంస్థల సమన్వయ, తాత్కాలిక మండల కమిటీ అధ్యక్షుడిగా దేవగిరిపట్నంకి చెందిన సానికొమ్ము రమేష్‌రెడ్డి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుతోట చంద్రమౌళిని నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి తెలిపారు.ములుగు మండల కోఆర్డినేటర్‌గా ఉన్న పాలెపు శ్రీనివాస్‌ను నూతన మల్లంపల్లి మండల ఎన్నికల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతారని నాగజ్యోతి తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో ప్రతి నాయకుడికి కార్యకర్తకు మధ్య సమన్వయం చేస్తూనే ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకుపోవడంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు పాత్ర చాలా కీలకమని వారికి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తద్వారాన్ని మోసపూరిత హామీలను నెరవేర్చేలా వారికి బుద్ధి చెప్పినట్లు అవుతుందని నాగజ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్యతాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు. మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన దొంతుల లక్ష్మీ నారాయణ ఇటీవల అనారోగ్యంతో మర ణించగా శనివారం బాధిత కుటుంబాన్ని పరా మర్శించి, అధైర్య పడొద్దని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు అజ్మీరా రాజునాయక్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, మహేష్ పాల్గొన్నారు.

సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

సాగునీరు, విత్తనాల చట్టం, పురుగు మందుల చట్టం, రైతుల సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మదనపల్లి గ్రామ సమీపంలోని పంటపొలాలలో వరి నాట్లు వేస్తున్న రైతు కూలీలనుద్దేశించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ సాగునీరు విత్తనాల చట్టం గురించి, పురుగు మందుల చట్టం గురించి, రైతుల సాగు చట్టాలు, ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డిఎల్ఎస్ఏ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

c m y k